


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



సీఎం చంద్రబాబు సమక్షంలో కుప్పం అభివృద్ధికి ఎంవోయూలు

3

# సీమకు నీళ్లు.. వైసీపీకి కన్నీళ్లు





- రాయలసీమకు నీళ్లివ్వడాన్ని వైసీపీ జీర్ణించుకోలేదు
- నాటకాలు వైసీపీకి అలవాటు... నీళ్లివ్వడం ఎన్డీఏకు అలవాటు
- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చినట్టుంది..
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చి.. మాట నిలబెట్టుకున్నాను
- రప్పారప్పా రాజకీయాలేంటో పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం- బనకచర్లతో శాశ్వత కరవు నివారణ సాధ్యం
- నదుల అనుసంధాన లాభాలను తెలంగాణ చేసుకోవాలి
- స్త్రీశక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... ఆదుకుంటాం
- ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేని చేసిన కుప్పం రుణం తీర్చుకుంటా
- బహిరంగ సభలో సీఎం చంద్రబాబు భావోద్వేగం
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు జలహారతి
- అసెంబ్లీలో చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం

2

"రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం. అన్ని రంగాలలో సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్టచివరి భూములకు జలాలు అందించాం. రాయలసీమకు నీళ్లిస్తే వైసీపీ జీర్ణించుకోలేదు. నాటకాలు ఆడడం ఆ పార్టీకి అలవాటు. ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి *738* కిలోమీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.

## స్త్రీశక్తి బస్సులో సీఎం

చంద్రబాబు కుప్పం పర్యటనలో సైడ్ లైట్స్

3



## ఏ రంగంలోనైనా నెంబర్ 1 బాలయ్యే!

- సేవా తత్పరతలో భోళా శంకరుడు
- రికార్డుల రారాజు
- ఓటీటీలోనూ అన్ స్టాపబుల్
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హీరో బాలకృష్ణ సత్కార సభలో మంత్రి లోకేష్

5

చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా హీరో నందమూరి బాలకృష్ణకే సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ఒక హెూటల్‌లో శనివారం ఘనంగా సత్కరించి పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... *50* ఇయర్స్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ఎందులోనైనా బాలయ్య నంబర్ *1* అన్నారు.




### ఆస్కార్ స్థాయికి తెలుగు సినిమా

- ఏపీలోనూ చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలి
- అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హీరో నందమూరి బాలకృష్ణ
- హైదరాబాద్‌లో వేడుకగా పురస్కారం ప్రదానం

5



### స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడిన సీఎం చంద్రబాబు



- ప్లాంట్‌లో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే
- ఎప్పటి నుంచో పని చేస్తున్న నిర్వాసితులను కొనసాగించాలి
- కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్‌పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ భరోసా

- వివరాలు 6 లో..

### అభినవ శ్రీకృష్ణదేవరాయలు..చంద్రబాబు



8

- కుప్పానికి కృష్ణా జలాలు ఒక చరిత్ర
- ఆసియాలోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తిచేశారు
- హెచ్ఎన్ఎస్ఎస్‌తో రాయలసీమ సస్యశ్యామలం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

# సీమకు నీళ్లు.. వైసీపీకి కన్నీళ్లు

- రాయలసీమకు నీళ్లివ్వడాన్ని వైసీపీ జీర్ణించుకోలేదు
- నాటకాలు వైసీపీకి అలవాటు... నీళ్లివ్వడం ఎన్డీఏకు అలవాటు
- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చినట్టుంది..
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చి.. మాట నిలబెట్టుకున్నాను
- రప్పారప్పా రాజకీయాలేంటో పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం- బనకచర్లతో శాశ్వత కరవు నివారణ సాధ్యం
- నదుల అనుసంధాన లాభాలను తెలంగాణ చేసుకోవాలి
- స్త్రీశక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... ఆదుకుంటాం
- ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేని చేసిన కుప్పం రుణం తీర్చుకుంటా
- బహిరంగ సభలో సీఎం చంద్రబాబు భావోద్వేగం
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు జలహారతి
- అసెంబ్లీలో చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం




కుప్పం (చైతన్య రథం): "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం. అన్ని రంగాలలో సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్టచివరి భూములకు జలాలు అందించాం. రాయలసీమకు నీళ్లిస్తే వైసీపీ జీర్ణించుకోలేదు. నాటకాలు ఆడడం ఆ పార్టీకి అలవాటు. ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలోమీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసంనుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పంచె కట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకుమ సమర్పించారు. ఈ సందర్భంగా పరమసముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటిబిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏంచేసినా తక్కువే'నని చంద్రబాబు ఉద్వేగంగా మాట్లాడారు.

## ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం

"ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పించారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలుగన్నారు. సీమలో పశువులను బతికించుకోవడానికి రైళ్లలో నీళ్లను తెప్పించిన పరిస్థితి నాడు ఉండేది. వేరుశనగ పంట వేస్తే కనీసం విత్తనాల ఖర్చు కూడా వచ్చేది కాదు. సీమలో ఇలాంటి పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను. 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంతనుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది. కృష్ణమ్మ తరలి వచ్చింది. 2014-19 మధ్య సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. ఎన్నికల ముందు గేట్లతో సెట్టింగులు వేసి డ్రామాలాడారు. నీళ్లు కూడా బయటనుంచి తెచ్చి వదిలారు. వారు విమానం ఎక్కేలోగానే ఆ నీరు ఇంకిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాలు సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట. నేను వెళ్లేలోగా నీరు ఇంకిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది" అని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## టీడీపీకి నీటి విలువ తెలుసు

"నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీలాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీ నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార-పెన్నా నదుల అనుసంధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో శాశ్వత కరవు నివారణ సాధ్యమవుతుంది. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నీటి నిర్వహణపైనే దృష్టి పెట్టాను. నీరు-మీరు, నీరు-చెట్టు, చెక్ డ్యాములు, సాగునీటి సంఘాలు, వాటర్ షెడ్లు అంటూ నీటి నిర్వహణ కోసం ప్రయత్నించాను. పరుగెత్తే నీటిని నడిపించాలి. నడిచే నీటిని నిలపాలనే సూత్రంతో పనిచేశాను. కుప్పం సహా సీమలోని ప్రతి చెరువునూ నింపుతాం. చెరువులను నింపితే... వర్షాభావ పరిస్థితులు వచ్చినా తట్టుకోగలం" అని సీఎం స్పష్టం చేశారు.

## రాక్షసుల్లా అడ్డు పడుతున్నారు

"రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తుంటే... కొందరు రాక్షసుల్లా అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రతి మంచి పనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు. చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలి. మొన్నటి ఎన్నికల్లో సీమ ప్రజలు 52 సీట్లకుగాను వాళ్లకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినా బుద్ధి రాలేదు. ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న వైసీపీ విష వృక్షంలా తయారైంది. తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే వారి కుట్రలకు కాలం చెల్లింది. ప్రజలు చైతన్యంతో కుట్రలు బద్దలు కొడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పంలో తెలుగుదేశాన్నే గెలిపిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించారు. రప్పా రప్పా రాజకీయం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో రప్పారప్పా రాజకీయం ఎలా ఉంటుందో... ప్రజలే వారికి చూపించారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా... ఇబ్బందులు సృష్టించినా.. అభివృద్ధి చేస్తున్నాం.. సంక్షేమమూ చేపడుతున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఆటో డ్రైవర్లకూ అండగా ఉంటాం

"ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీశక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్‌మెంట్ చేపడుతున్నాం.కుప్పంనుంచి కూడా 50మంది టీచర్లు ఎంపికయ్యారు. కుప్పం నియోజకవర్గానికి ఒకప్పుడు టీచర్లే వచ్చేవారు కారు. ట్రాన్స్‌ఫర్లు చేయించుకుని వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడు కుప్పం యువతీ యువకులే టీచర్లయ్యారు. తల్లికి వందనం అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటున్నాం. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. పెన్షన్లు ఇస్తున్నాం. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ పాలన సాగిస్తున్నాం.కుప్పానికి 12పరిశ్రమలు వచ్చాయి. రూ.3908 కోట్లు పెట్టుబడులు, 15600 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 26581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది. ఐ-ఫోన్ ఛాసిస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్టును ప్రారంభించబోతోంది. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్దఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది.ప్రపంచంలోని టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి నిమ్మల, చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# స్త్రీశక్తి బస్సులో సీఎం

## చంద్రబాబు కుప్పం పర్యటనలో సైడ్ లైట్స్





కుప్పం (చైతన్య రథం): కుప్పంను తాకిన కృష్ణమ్మకు చంద్రబాబు జలహారతి ఇస్తోన్న సమయంలోనే.. కుప్పంలోని మొత్తం 60కి పైగా ప్రాంతాల్లో ప్రజలు జలహారతులు ఇచ్చారు. కుప్పంలోని తన నివాసం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించారు. మహళలు, రైతులతో కలిసి స్త్రీశక్తి బస్సులో సీఎం ప్రయాణించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.... తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా? అంటూ చంద్రబాబు ఆరా తీశారు. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు. నాడు ప్రతి నియోజకవర్గానికి నీళ్లిస్తామని సభలో చంద్రబాబు ప్రకటించిన వీడియోను పొందుపరిచారు. జగన్ అడ్డంగా పడుకున్నా... నీళ్లిచ్చి తీరతామంటూ నాడు సభలో చంద్రబాబు స్పష్టం చేస్తూ ప్రకటిస్తున్న వీడియో చూసిన సభికులు చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా వైసీపీ తీరును సభలో సీఎం ఎండగట్టారు. పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించి.. కృష్ణా జలాలను సీమకు తీసుకువచ్చే ప్రయత్నం చేశామని నాడు సభలో జరిగిన చర్చను చంద్రబాబు వివరించారు. పట్టిసీమకు అడ్డుపడే ప్రయత్నం చేశారని వైసీపీ తీరును చంద్రబాబు దుయ్యబట్టారు. 2019 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వ నిర్వాకంవల్ల సీమకు నీరు చేరలేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. రిజర్వాయర్లల్లో నీరు ఏవిధంగా నింపుతున్నాం.. ప్రవాహాలు వస్తున్న తీరును జనానికి అర్థమయ్యేలా సీసీ కెమెరాల ద్వారా లైవ్‌లో చూపించే ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నీటి విలువ, ఇరిగేషన్ కోసం ఎంత ఖర్చు పెడుతున్నామనే అంశాలను, ఎన్ని రోజుల్లో నీటిని తరలించామనే విషయాలను వివరిస్తూ లైవ్ డిమానిస్ట్రేషన్ ఇవ్వాలని సీఎం సూచించారు. హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనుల పైలాన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.







## సీఎం చంద్రబాబు సమక్షంలో

# కుప్పం అభివృద్ధికి ఎంవోయూలు







కుప్పం (చైతన్య రథం): కుప్పం ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో ఆరు ఎంఓయూలు కుదుర్చుకున్నారు. కుప్పం పరిధిలో వ్యర్థాలనుంచి సంపద సృష్టించే ప్రాజెక్టు కోసం ఏజీఎస్- ఐటీసీతో ఒప్పందం కుదిరింది. వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్లపాటు నిర్వహించేలా ఒప్పందం చేసుకున్నారు. కుప్పంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం కుదిరింది. కుప్పం నియోజకవర్గంలో 10వేలమంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంతోపాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. రూ.1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును కింగ్స్ వుడ్ సంస్థ ఉత్పత్తి చేయనుంది. ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటుకు పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70నుంచి 100 మంది శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను పయనీర్ యాంప్స్ లిమిటెడ్ తయారు చేయనుంది. మొత్తం 250 మందికి పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్ ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. బెంగుళురుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం కుదిరింది.

మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎత్రెయాల్‌తో ఒప్పందం చేసుకున్నారు. రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్‌తో ఒప్పందం కుదిరింది. రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేలమందికి ఉపాధి కల్పించేలా రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ ప్రతిపాదన సమర్పించింది. మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది.

చైతన్యరథం

























# ఏ రంగంలోనైనా నెంబర్ 1 బాలయ్యే!

- సేవా తత్పరతలో భోళా శంకరుడు
- రికార్డుల రారాజు
- ఓటీటీలోనూ అన్ స్టాపబుల్
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హీరో బాలకృష్ణ సత్కార సభలో మంత్రి లోకేష్

హైదరాబాద్ (చైతన్యరథం): చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా హీరో నందమూరి బాలకృష్ణకే సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో శనివారం ఘనంగా సత్కరించి పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 50 ఇయర్స్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ఎందులోనైనా బాలయ్య నంబర్ 1 అన్నారు. విశ్వవిఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు తరువాత రాజకీయాల్లో హ్యాట్రిక్ సాధించిన ఒకే ఒక్క మాస్ మహారాజ్ బాలయ్య. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మాస్ మహారాజ్‌కు డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు. 1974లో తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం అఖండ 2 వరకూ వచ్చింది. అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్య కు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేశారు. 100 రోజులు కాదు 1000 రోజులు ఆడిన సినిమాలు ఉన్నాయని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.



### ఏదైనా బాలయ్యకే సాధ్యం

ఎవరైనా ఒక జానర్ లో సక్సెస్ అవుతారు. కానీ అన్ని జానర్స్ లో సినిమాలు తీసి తనదైన ముద్ర వేసిన కథానాయకుడు బాలయ్య. పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్.. ఇలా పాత్ర ఏదైనా బాలయ్యకే సాధ్యం. గౌతమీ పుత్రశాతకర్ణి అని మీసం మెలేసినా ....అఖండ అని గర్జించినా బాలయ్యకే చెల్లింది. రాముడు, కృష్ణుడులో మనకు తెలిసిన రూపం నందమూరి తారక రామారావుది. మళ్లీ అంతటి చూడచక్కని రూపం, నట విశ్వరూపం బాలయ్య బాబుదే. శ్రీరామ రాజ్యం చిత్రంతో మళ్లీ మనందరికీ మరోసారి ఎన్టీఆర్‌ని గుర్తుకు తెచ్చారని మంత్రి లోకేష్ ప్రశంసించారు.

### ఓటిటి లోనూ బాలయ్యే మేటి

బాలయ్య నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో. తన సినిమానే కాదు... సినిమా పరిశ్రమ కూడా బాగుండాలి అని భావించే నిజమైన హీరో. ఇప్పుడు ఓటీటీ వంతు వచ్చింది. బాలయ్య అక్కడా దుమ్ము రేపుతున్నారు. బాలయ్య షో చేస్తే రేటింగ్స్ రాకెట్లాగా దూసుకెళ్తున్నాయి. ప్రేక్షకులకు అద్వితీయ వినోదాన్ని అందించారు. బాలయ్య అడుగు పెడితే ఎక్కడైనా అన్ స్టాపబుల్ అని ఆయన చేసిన రియాలిటీ షోనే నిదర్శనం.అన్ స్టాపబుల్‌తో బాలయ్య ఓటీటీలో కూడా సత్తా చాటారు. మూడు నంది అవార్డులు, సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులు వచ్చాయని మంత్రి లోకేష్ చెప్పారు.

### బాలయ్య భోళా శంకరుడు

బాలయ్య అంటే భోళా శంకరుడు. స్వచ్ఛమైన మనసు బాలయ్యది. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతాడు. దాపరికం లేదు... ముందొకమాట..వెనుక ఒకమాట ఉండదు. అదీ బాలయ్య స్టైల్. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు సాయంలో ముందుంటారు. 2009 కృష్ణా వరదల్లో ముందుకు వచ్చి సాయం చేశారు. కరోనా సమయంలో ధైర్యంగా అఖండ సినిమా పూర్తి చేసి ఇండస్ట్రీలో ధైర్యాన్ని నింపారు. ఆ సమయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు రూ.50 లక్షల చొప్పున సాయం చేశారు. మరో రూ.25 లక్షలు కరోనా విపత్తు సహాయం కోసం ఇచ్చారని మంత్రి లోకేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్, సినీనటి జయసుధ, పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఆస్కార్ స్థాయికి తెలుగు సినిమా

- ఏపీలోనూ చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలి
- అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హీరో నందమూరి బాలకృష్ణ
- హైదరాబాద్‌లో వేడుకగా పురస్కారం ప్రదానం

హైదరాబాద్ (చైతన్యరథం): తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి వెళ్లిందని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. నందమూరి బాలకృష్ణకు శనివారం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్) పురస్కారం ప్రదానం చేశారు. సినీ కెరీర్ 50 ఏళు పూర్తయినా.. ఇప్పటికీ హీరోగానే కొనసాగుతున్న బాలకృష్ణకు ఈ పురస్కారం లభించిన విషయం తెలిసిందే. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా బాలయ్యబాబు నిలిచారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన వేడుకలో బాలకృష్ణ ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఏపీ మంత్రి నారా లోకేష్, తదితరులు హాజరయ్యారు.



ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఈ ధన్యమైన జన్మనిచ్చిన తన గురువు, దైవం విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుకి, తల్లి బసవరామ తారకానికి ఘనమైన నివాళులర్పిస్తున్నానన్నారు. నాది చాలా పెద్ద కుటుంబం. నాన్న నుంచి వారసత్వంగా వచ్చింది. నా తల్లిదండ్రుల తర్వాత నా అభిమానులు, సినీ దర్శక, నిర్మాతలే నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారు. నా మనవళ్లు కూడా నన్ను 'బాలా' అని పిలుస్తారు. అందరికీ నేను రుణపడి ఉన్నాను. ఆంధ్రప్రదేశ్‌లోనూ సినిమా ఇండస్ట్రీని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి. ఉద్యోగ కల్పన చేయాల్సి ఉంది. కళకు భాష, ప్రాంతీయ భేదం లేదు. ఇప్పుడు తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి వెళ్లింది. మన సత్తా ఏంటో సినిమా రంగం ద్వారా చూపించుకోగలుగుతున్నాం. మనమంతా గర్వించే సమయమిదని బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా తనకు అరుదైన గౌరవం అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ బాలకృష్ణకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనకు ఈ గౌరవం దక్కడం తెలుగు ప్రజలకు గర్వకారణమన్నారు. బాలకృష్ణ వయసు 65. కానీ, ఆయన్ను చూస్తే 25 ఏళ్ల వ్యక్తిలా కనిపిస్తారు. ఆయనది భోళాతనం, గంభీరత్వం, నచ్చిందే చేసే గుణం. నచ్చకపోతే రుద్రతాండవం. తాను చెప్పాలనుకున్న విషయాన్ని ముక్కు సూటిగా చెప్పే వ్యక్తి బాలకృష్ణ. సినీ చరిత్రలో 50 ఏళ్లు హీరోగా రాణించడం గొప్ప విషయం. బాలకృష్ణ డాక్టర్ కావాల్సిన వ్యక్తి యాక్టర్ అయ్యారు. అనేక మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. గతంలో బాలకృష్ణ మంచి హీరో అవుతారని భానుమతి ఏ మూహుర్తాన అన్నారో అది నిజమైంది. ఎన్టీఆర్ జీవిత కథను అద్భుతంగా ఆవిష్కరించిన వ్యక్తి బాలకృష్ణ. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నారు. ఆవేశం, ఆక్రోశం, ఆనందం వచ్చినా జై బాలయ్య అంటే సరిపోతుంది. మరో 35 ఏళ్లు మరింత జోష్‌తో బాలకృష్ణ రాణించాలని బండి సంజయ్ ఆకాంక్షించారు.



## బాలయ్య అంటే సంతోషం, నవ్వులు

**పంచ్ డైలాగుల కింగ్ - సూపర్‌స్టార్ రజనీకాంత్ అభినందనలు**

హైదరాబాద్ (చైతన్యరథం): నందమూరి బాలకృష్ణ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు సూపర్‌స్టార్ రజనీకాంత్ శుభాకాంక్షలు చెప్పారు. బాలకృష్ణ ఎక్కడ ఉంటే అక్కడ పాజిటివిటీ ఉంటుందన్నారు. ఈ మేరకు స్పెషల్ వీడియోను పంచుకున్నారు. ఫ్లూటు జింక ముందు ఊదు.. సింహం ముందు కాదు. కత్తితో కాదురా కంటి చూపుతో చంపేస్తా.. ఇలాంటి పంచ్ డైలాగ్‌లు కేవలం బాలకృష్ణ చెబితేనే బాగుంటుంది. బాలయ్య అంటే పాజిటివిటీ. కొంచెం కూడా నెగెటివిటీ లేని వ్యక్తి. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ సంతోషం, నవ్వులు ఉంటాయి. ఆయనకు పోటీ ఆయనే. బాలకృష్ణ సినిమా అంటే ఆయన అభిమానులే కాదు, అందరూ వస్తారు. అది బాలయ్యకు ఉన్న బలం. సినిమా ఇండస్ట్రీకి వచ్చి, 50ఏళ్లు పూర్తి చేసుకున్నారు. అందుకు నా అభినందనలు. ఆయన ఇంకా నటిస్తూ, సంతోషంగా 75ఏళ్లు పూర్తి చేసుకోవాలని కోరుకుంటున్నా. లవ్యూ బాలయ్య.. అని రజనీకాంత్ అన్నారు.

# జీవితంలో మర్చిపోలేని రోజు

**కుప్పంకు కృష్ణా జలాలపై సీఎం చంద్రబాబు భావోద్వేగం**



అమరావతి (చైతన్య రథం): ఐదు దశాబ్దాల నా రాజకీయ జీవితంలో ఇదొక మరిచిపోలేని రోజు. నన్ను ఈ స్థాయికి తెచ్చిన నా గడ్డ కుప్పంలో కృష్ణా జలాలు పారించిన రోజు. 1999లో నా చేతుల మీదుగా హంద్రీ-నీవా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి... ఈరోజు కుప్పానికి కృష్ణమ్మను తీసుకొచ్చినంత వరకు ఎన్నో వ్యయప్రయాసలు పడ్డాను. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నాను. కానీ పట్టుదలతో హంద్రీ-నీవా పూర్తికి సంకల్పం తీసుకున్నాను. దాని ఫలితమే గత నెలలో మల్యాల నుంచి నీటిని విడుదల చేసి రాయలసీమ జిల్లాలకు నీరిచ్చాం. చరిత్ర సృష్టించాం. నేడు చిత్తూరు జిల్లాలో చిట్టచివరి భూములకు జలకళ తెచ్చాం. 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణమ్మకుప్పానికి రావడంతో... ప్రజల్లో ఆనందం చూసి ఎంతో సంతోషం కలిగింది. ఈరోజు పరమ సముద్రం సమీపంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చాను. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రాష్ట్రంలోని ప్రతి సాగునీటి ప్రాజెక్టునూ పూర్తిచేస్తాం. ప్రతి ఎకరాకు నీరిచ్చి, సస్యశ్యామలం చేస్తానని మాటిస్తున్నాను' అని ఎక్స్ వేదికపై పెట్టిన పోస్టులో సీఎం చంద్రబాబు భావోద్వేగ ఆనందాన్ని ప్రకటించారు.

# కనకరత్నమ్మ మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి కనకరత్నమ్మ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'దివంగత నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ స్వర్గస్తులయ్యారన్న వార్త విచారం కలిగించింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... అల్లు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

## అల్లు అరవింద్ మాతృమూర్తి మృతికి మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి కనకరత్నమ్మ కన్ను మూశారన్న వార్త తనను ఎంతగానో బాధించిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

# ప్రజానాయకుడు పరిటాల రవి

**- మంత్రి లోకేష్ నివాళులు**



అమరావతి (చైతన్యరథం): ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం చివరిశ్వాస వరకు కృషిచేసిన టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా ఆ ప్రజా నాయకుడి స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. అరాచక శక్తులకు వ్యతిరేకంగా పరిటాల రవీంద్ర అలుపెరగని పోరాటం సాగించారన్నారు. ఇంటి పేరునే బ్రాండ్‌గా మార్చుకున్నారు. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడిన సీఎం చంద్రబాబు



- **ప్లాంట్‌లో 50శాతం ఉద్యోగాలు స్థానికులకే**
- **ఎప్పటి నుంచో పని చేస్తున్న నిర్వాసితులను కొనసాగించాలి**
- **కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్‌పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ భరోసా**

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. గాజువాక టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌లో నిర్వాసితులకు కాంట్రాక్టు కార్మికులుగా 50 శాతం ఉపాధి మేర కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. సింగిల్ విండో పద్ధతిలో ఏ కాంట్రాక్టర్ అయినా సరే, పాత కాంట్రాక్టు కార్మికులను తప్పనిసరిగా కొనసాగించాలనే నిబంధన పాటించాలని ఆయన హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్ ప్రక్షాళనలో భాగంగా యాజమాన్యం చేపడుతున్న సింగిల్ విండో కాంట్రాక్టర్ విధానానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గతంలో కొంతమంది కాంట్రాక్టర్లు, అధికారులు, కార్మిక నేతల కుమ్మక్కుతో అసలు పనిలోనే లేని 2 వేల మంది కాంట్రాక్టు కార్మికుల పేర్లను చూపించి జీతాలు దోచుకున్నారని, బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత ఈ అవకతవకలు బయటపడ్డాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పుడు పేర్లను తొలగించిందన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల్లో చాలాకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉపాధి భరోసా పొందేంత వరకు కాంట్రాక్టు విధానంలో ఉపాధి కల్పించాల్సిందేనని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 1998లో స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా తెలుగుదేశం పార్టీ కృషి చేసింది..అలాగే 2025లో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

గతంలో వెయ్యిమంది కాంట్రాక్టర్లు ఉండేవారని, ప్లాంట్ పై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం తప్పుడు ప్రచారం మాత్రమేనన్నారు. కాంట్రాక్టర్లు ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకుని సింగిల్ విండో పద్ధతిలో నిర్వాసితులు, సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కొనసాగించాల్సిందేనని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కూటమి కార్పొరేటర్లు, స్టీల్ ప్లాంట్ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ డీఎన్‌ఏలోనే హత్యా రాజకీయాలు

- **శాంతి, భద్రతలపై ఆ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదం**
- **బాబాయ్ హత్య పునాదిగా అధికారంలోకి జగన్**
- **ఆయన పాలనలో తల్లి, చెల్లికే రక్షణ కరువు**
- **అందుకే రాష్ట్రం వదిలి పారిపోయారు**
- **ఉనికి కోసమే వైసీపీ నేతల అసత్య ప్రచారం**
- **మంత్రి అనగాని ధ్వజం**

అమరావతి(చైతన్యరథం):వైసీపీ నేతలు శాంతిభద్రతల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్ హయాంలో సొంత తల్లి, చెల్లి, కుటుంబ సభ్యులకు రక్షణ లేక రాష్ట్రం వదిలి పోయారని గుర్తు చేశారు. సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్‌చేసి 48గంటలు దాచిపెట్టిన చరిత్ర వైసీపీది. ఇప్పుడు వైసీపీ నేతలు శాంతి భద్రతల గురించి మాట్లాడం విడ్డూరంగా ఉంది. వైసీపీ నేతల డీఎన్‌ఏలోనే హత్యా రాజకీయాలు ఉన్నాయి. బాబాయ్‌ని హత్య చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌కు, వైసీపీ నేతలకు హత్యా రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదు. సత్య హరిచంద్రుడి కన్నా వైసీపీ నేతలే నిజాయితీపరులు అన్న విధంగా ప్రచారం చేసుకుంటున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, పేర్ని నాని వంటి కొందరు వైసీపీ నాయకుల రాజకీయ జీవితం ఎప్పుడో ముగిసిపోయి, షెడ్‌లో పనికిరాని వాహనాల్లా మారారు. అందుకే, టీవీలు, పత్రికల్లో కనిపించేందుకు అసత్యాల స్క్రిప్టులతో నీచమైన రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేని కోడిగుడ్డు మంత్రిగా పేరు తెచ్చుకున్న వైసీపీ నేత కూడా మాట్లాడు తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వీరి రోజువారీ కార్యక్రమం ఒకటే.తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరించి అసత్య ప్రచారాలు చేయడం,రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం, మేము బతికే ఉన్నామని చెప్పు కోవటం. నీచ రాజకీయాలు వైసీపీ వారసత్వంలోనే ఉన్నాయి. బాబాయ్‌ను గొడ్డలితో నరికిన ఘటన నుంచి గులక రాయి డ్రామాల వరకు, వైసీపీ రాజకీయ నాటకాలు చూసి రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు. టీడీపీ ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టించి పేదల కళ్ళలో ఆనందం చూస్తే, వైసీపీ నేతలు మాత్రం రుషికొండ ప్యాలెస్ కట్టి జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూశారు. ఇది పెత్తందారి పోకడలకు నిదర్శనం కాదా? రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం. వైసీపీ మార్క్ అరాచకాలు, అక్రమాలు, హత్య రాజకీయాలకు చరమగీతం పాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.



## తెలుగు భాషా దినోత్సవం.. వాడుక భాషకు అభిషేకం

వాషింగ్టన్(చైతన్యరథం): తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అమెరికాలోని బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల తల్లిదండ్రుల సమక్షంలో వ్యావహారిక తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తికి ఘన నివాళి అర్పించారు. జీడబ్ల్యూటీసీఎస్ ఉపాధ్యక్షుడు సుశాంత్ మన్నే, కార్యదర్శి భాను ప్రకాష్ మాగులూరి ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు. కార్యక్రమంలో జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు రవి అడుసుమిల్లి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో ఎన్నో భాషలు, మరెన్నో మాండలికాలు వర్ధిల్లుతున్నాయన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన భాష తెలుగు అన్నారు. తేనెలొలుకు మన మాతృభాష తెలుగు. తెలుగు భాషను సుసంపన్నం చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి. గ్రాంథిక భాషకు బదులుగా సాధారణ ప్రజలకు అర్థమయ్యే వ్యావహారిక భాషను వాడాలని జీవిత కాలం ప్రచారం, పోరాటం చేశారన్నారు. కార్యదర్శి భాను మాగులూరి మాట్లాడుతూ.. రామమూర్తి బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘ సంస్కర్త అన్నారు. ఆయన చేసిన కృషి వల్లే తెలుగు సాహిత్యం, విద్య సామాన్యునికి, ప్రజలకు అందుబాటులోకి వచ్చాయ న్నారు. ఆగస్టు 29న ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటు న్నాం. వృత్తి ఉపాధికోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా.. మాతృభాష తెలుగును మన పిల్లలకు రాయటం, స్పష్టంగా చదవటం, మాట్లాడటం నేర్పించటం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య చామర్తి, బోనాల రామకృష్ణ, బండి సత్తిబాబు, కోటి కర్నాటి, పునుగువారి నాగిరెడ్డి, వనమా లక్ష్మీనారాయణ, మేకల సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లకు డైరెక్టర్లను నియమించారు. మొత్తం 32 మంది డైరెక్టర్లను నియమించగా వీరిలో 11 మంది బీసీలు, ఎస్సీలు 2, ఎస్టీలు 2,మైనారిటీలు 2, ఓసీలు 15 మంది ఉన్నారు.

| 4 కార్పోరేషన్లకు బోర్డు డైరెక్టర్లను నియమించిన కూటమి ప్రభుత్వం | |
|---|---|
| సామాజికవర్గం | బోర్డు సభ్యుల సంఖ్య |
| బీసీ | 11 |
| మైనార్టీ | 2 |
| ఓసీ | 15 |
| ఎస్సీ | 2 |
| ఎస్టీ | 2 |
| మొత్తం | 32 |

### 1.ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ

| క.స | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1. | దేశంశెట్టి వెంకట లక్ష్మీ నారాయణ | అమలాపురం | టీడీపీ |
| 2. | గుత్తికొండ శ్రీ రాజబాబు | గుడివాడ | బీజేపీ |
| 3. | లంకె నారాయణ ప్రసాద్ | మచిలీపట్నం | టీడీపీ |
| 4. | మహ్మద్ నూరిద్దిన్ | ఉంగుటూరు | టీడీపీ |
| 5. | నాగశ్రీనివాస్ విత్తనాల | ముమ్మిడివరం | టీడీపీ |
| 6. | రాచమల్ల మీరయ్య | పాలకొల్లు | టీడీపీ |
| 7. | వంకా కొండబాబు | పిఠాపురం | జనసేన |
| 8. | వేగేశ్న సాయి మనోహర్ రాజు | ఆచంట | టీడీపీ |
| 9. | వేగేశ్న సత్యనారాయణ రాజు | ఉండి | టీడీపీ |

### 2.ఏపీ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్

| క.స | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1. | గేదెల చైతన్య | పాతపట్నం | జనసేన |
| 2. | గుడ్డంటి నాగేశ్వరరావు | మంగళగిరి | టీడీపీ |
| 3. | మల్లా వెంకట మురళి | పాలకొల్లు | టీడీపీ |
| 4. | రెడ్డయ్య యర్రా గొర్ల | రాయచోటి | టీడీపీ |
| 5. | వెంకటేశ్వర ప్రసాద్ గద్దె | విజయవాడ ఈస్ట్ | టీడీపీ |

### 3.ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్

| క.స | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1. | సాంబశివరావు యడ్లపల్లి | తాడికొండ | టీడీపీ |
| 2. | శిరంగు శ్రీనివాసరావు | కాకినాడ రూరల్ | జనసేన |
| 3. | శిరీషా దేవి | విజయవాడ ఈస్ట్ | టీడీపీ |
| 4. | తిరుపతి కుమార్ కొమాముల | ప్రత్తిపాడు | టీడీపీ |

### 4.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్

| క.స | పేరు | నియోజకవర్గం | పార్టీ |
|---|---|---|---|
| 1. | ఆరుద్ర భూలక్ష్మి | మంగళగిరి | టీడీపీ |
| 2. | లక్ష్మణరావు బొమ్మినాయుని | పార్వతీపురం | టీడీపీ |
| 3. | ఎం.నాగలక్ష్మి | విశాఖపట్నం | జనసేన |
| 4. | మువ్వల వెంకట రమణ | | బీజేపీ |
| 5. | ఎన్.పర్వీన్ భాను | కదిరి | టీడీపీ |
| 6. | నాగమణి బోలెం | అవనిగడ్డ | టీడీపీ |
| 7. | పడుచూరి భవాని రవికుమార్ | అనంతపురం | జనసేన |
| 8. | పట్టాభిరామయ్య సాలాది | రామచంద్రాపురం | టీడీపీ |
| 9. | రాము బుచ్చా | విశాఖపట్నం సౌత్ | టీడీపీ |
| 10. | రెడ్డివారి మంజునాథ్ | పెనుకొండ | టీడీపీ |
| 11. | సానారెడ్డి కల్పనా రెడ్డి | సర్వేపల్లి | టీడీపీ |
| 12. | శ్రీనివాసరావు చిన్ని | అద్దంకి | టీడీపీ |
| 13. | టంగుటూరి నాగమ్మ | తాడిపత్రి | టీడీపీ |
| 14. | ఉదయ్ భాస్కర్ కూచిపూడి | గోపాలపురం | టీడీపీ |

# లాటరీతో 466 బార్లకు లైసెన్సులు

- **అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం**
- **మిగిలిపోయిన వాటికి మళ్లీ దరఖాస్తులు**

అమరావతి(చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం 2025-28 కాలాని కి బార్ పాలసీని ప్రకటించింది. ఈ పాలసీ ప్రకారం ఓపెన్ కేటగి రీలో 840 బార్లు, రిజర్వ్‌డ్ కేటగిరీలో గీత కులాలకు 84 కేటా యించారు. వీటిని డ్రా ఆఫ్ లాట్స్ (లాటరీ) విధానం ద్వారా అభ్య ర్థులకు కేటాయించే ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు (డీపీఈవోఎస్) ఓపెన్ కేటగిరీకి ఈ నెల 18న, రిజర్వ్‌డ్ కేటగిరీకి 20న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 29-08-2025గా నిర్ణయించారు. దరఖాస్తుల స్వీకరణ చివరి తేది నాటికి ఓపెన్ కేటగిరీలో మొత్తం 1698 దరఖాస్తులు, రిజర్వ్‌డ్ కేటగిరీలో 567 దరఖాస్తులు అందాయి. ఓపెన్ కేటగిరీకి చెందిన 388 బార్లకు 1,657 దరఖాస్తులు వచ్చాయి. వీటికి డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించేందుకు అర్హత లభించింది. రిజర్వ్‌డ్ కేటగిరీ లోని 78 బార్లకు 564 దరఖాస్తులు వచ్చాయి. వీటికి కూడా డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించేందుకు అర్హత లభించింది. మొత్తం 466 బార్లకు శనివారం ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యం లో డ్రా తీసి లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ పూర్తయ్యాక ఎంపికైన వారికి సమాచారం అందించారు.

### గడువు పెంపు

అయితే ఓపెన్ కేటగిరీలో 37 బార్లకు, రిజర్వ్‌డ్ కేటగిరీలో 3 బార్లకు నాలుగు కన్నా తక్కువ దరఖాస్తులు వచ్చినందున వీటి దరఖాస్తుల గడువు సోమవారం సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. వీటికి 2వ తేదీ మంగళవారం ఉదయం 8 గంట లకు లాటరీ ద్వారా కేటాయిస్తారు. దరఖాస్తులు రాని బార్లకు తిరిగి నోటిఫికేషన్ జారీ చేస్తారు.

జిల్లాల వారీగా విక్రయించబడిన బార్ల విభజన కింది విధంగా ఉంది:

| క్ర.సంఖ్య | జిల్లా పేరు | విక్రయించబడిన బార్ల సంఖ్య | | జిల్లా మొత్తం విక్రయించబడిన బార్లు (రిజర్వ్‌డ్ + ఓపెన్ బార్లు) |
|---|---|---|---|---|
| | | రిజర్వ్‌డ్ | ఓపెన్ | |
| 1 | అనకపల్లి | 1 | 1 | 2 |
| 2 | అనంతపురం | 2 | 10 | 12 |
| 3 | అన్నమయ్య | 1 | 7 | 8 |
| 4 | బాపట్ల | 2 | 2 | 4 |
| 5 | చిత్తూరు | 1 | 4 | 5 |
| 6 | డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | 0 | 1 | 1 |
| 7 | తూర్పు గోదావరి | 3 | 6 | 9 |
| 8 | ఏలూరు | 2 | 8 | 10 |
| 9 | గుంటూరు | 10 | 42 | 52 |
| 10 | కాకినాడ | 1 | 3 | 4 |
| 11 | కృష్ణా | 4 | 26 | 30 |
| 12 | కర్నూలు | 3 | 16 | 19 |
| 13 | నంద్యాల | 1 | 17 | 18 |
| 14 | ఎన్‌టీఆర్ విజయవాడ | 10 | 62 | 72 |
| 15 | పల్నాడు జిల్లా | 5 | 18 | 23 |
| 16 | ప్రకాశం | 3 | 18 | 21 |
| 17 | పర్వతీపురం మన్యం (పి.వి.పి.) | 2 | 2 | 4 |
| 18 | ఎస్‌పిఎస్ నెల్లూరు | 4 | 17 | 21 |
| 19 | శ్రీ సత్యసాయి | 1 | 6 | 7 |
| 20 | శ్రీకాకుళం | 2 | 3 | 5 |
| 21 | తిరుపతి | 3 | 23 | 26 |
| 22 | విశాఖపట్నం | 10 | 57 | 67 |
| 23 | విజయనగరం | 2 | 12 | 14 |
| 24 | పశ్చిమ గోదావరి | 3 | 15 | 18 |
| 25 | వైఎస్ఆర్ కడప | 2 | 12 | 14 |
| | మొత్తం | 78 | 388 | 466 |

# అభినవ శ్రీకృష్ణదేవరాయులు..చంద్రబాబు

- కుప్పంకు కృష్ణా జలాలను తీసుకొచ్చారు
- ఆసియాలోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తిచేశారు
- హెచ్ఎన్ఎస్ఎస్‌తో రాయలసీమ సస్యశ్యామలం
- జలవరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు




కుప్పం(చైతన్యరథం): ఆసియాలోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కుప్పం మండలం పరమ సముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జల హారతి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఆసియాలోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను ముఖ్యమంత్రి సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆరాట పడుతు న్నారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి కరువు ప్రాంతమైన రాయలసీమను రతనాలసీమగా మార్చాలని నాటి స్వర్గీయ ఎన్టీఆర్ నుంచి.. నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, కేసీ కెనాల్, హెచ్ఎల్సీ, ఎల్ఎల్సీ, మైలవరం, జీడిపల్లి, గొల్లపల్లి, చిత్రావతి, తదితర జలాశయాలకు అత్యంత నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. 1999 జూలై 9న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హంద్రీనీవా కాలువ పనులు భూమిపూజ జరిపారని, తిరిగి ఆయన చేతుల మీదుగా పూర్తిచేసి కుప్పం నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. 738కి.మీ పొడవు హంద్రీ నీవా కాలువకు 732మీటర్ల ఎత్తుకు 27 లిఫ్ట్‌ల ద్వారా ఆసియాలోనే అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసి అభినవ శ్రీకృష్ణదేవరాయులుగా ముఖ్యమంత్రి నిలిచారని అభివర్ణించారు. ఓటు వేసేవారు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. గత పాలకులు ఐదేళ్ల పాలనలో ఏనాడూ ఒక తట్ట మట్టిని కూడా వేయలేదని, వారి విధ్వంసకర పాలనలో పోలవరంతో పాటు దయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయిందని తెలిపారు. అన్నమయ్య, పులిచింతలగేట్లు కొట్టుకుపోయాయి.. హెచ్ఎన్ఎస్ఎస్ మోటారు బిల్లులను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. తద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచారన్నారు. సినిమా సెట్టింగ్‌లతో హంద్రీ నీవా కాలువ ప్రారంభించి హెలికాప్టర్ వరకు వెళ్లే లోపే కాలువలో నీరు ఇంకిపోయిందని దుయ్యబట్టారు. అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి పుట్టిన రోజున శ్రీకారం చుడితే ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకనే జాతికి గత ముఖ్యమంత్రి అంకితం చేశారన్నారు. వారిదంతా అబద్ధపు సంక్షేమన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యతను తీసుకున్న ముఖ్యమంత్రికి రాయలసీమ ప్రాంత ప్రజలు అండదండలందించాలన్నారు. 19 నియోజకవర్గాల్లోని ప్రతి చెరువుకు నీరందించాలన్నారు. ఆయన మంత్రి వర్గంలో తాను పని చేయడం తన భాగ్యమన్నారు.

### కుప్పం ప్రజల కల సాకారమైన వేళ

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కోట్లమంది జీవితాలను చంద్రబాబు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చుతున్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కృష్ణా జలాలను హంద్రీ నీవా ద్వారా కుప్పంకు తీసుకు వచ్చారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పాన్ని నేడు సాకారం చేశారు. 2014-19లో 87శాతం పనులు పూర్తికాగా తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసి పనులు ఆపారు. ప్రజా సంక్షేమం కోరని వారు పనులను ఆపితే భగీరథ ప్రయత్నానికి మించి శ్రీశైలం నుంచి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కృష్ణా జలాలను కుప్పానికి తెప్పించి కుప్పం దాహార్తిని సాగునీటిని అందించిన అభినవ భగీరథునిగా నిలిచారు. ఇది సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజుగా అభివర్ణించారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి చెరువుకు నీరు అందించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించాలన్నారు.ప్రతి పొలానికి ఈ నీరు చేరుతుందని, కలిసికట్టుగా అందరం పని చేసి కుప్పం ప్రాంతాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు.

### భవిష్యత్ తరాలు గుర్తించుకుంటాయి

చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు మాట్లాడుతూ శ్రీశైలం నుంచి 735కి.మీ ప్రయాణంచేసి చివరి మైలు కుప్పంలోని పరమ సముద్రానికి కృష్ణా జలాలు చేరాయి..కుప్పం నియోజకవర్గంలోని 530చెరువులకు నీరు చేరాలి.. భవిష్యత్ తరాలు చంద్రబాబు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటూనేఉంటారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీఎం కార్యదర్శి పి.ఎస్.ప్రద్యు మ్న, జలవనరులశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జి.సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్‌మర్మత్, పలమనేరు ఎమ్మెల్యే ఎన్. అమరనాథ్‌రెడ్డి,ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నంనాయుడు, జిల్లా అధికారులు, కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### కుప్పం ప్రకృతి దర్శిని వాహనం ప్రారంభం

సభా వేదిక సమీపంలో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ, పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుప్పం ప్రకృతి దర్శిని వాహనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి కుప్పం ప్రకృతిదర్శిని బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కుప్పం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని పరిశీలించారు. బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి పరిశోధనా సంస్థ, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ వ్యాధి అవగాహన, ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంచార స్క్రీనింగ్ వాహనాన్ని ముఖ్య మంత్రి ప్రారంభించారు.

# పేదల గుండెల్లో చిరస్మరణీయుడు పరిటాల

- బడుగు వర్గాల అభ్యున్నతే రవన్న లక్ష్యం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పెనుకొండలో కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న కుటుంబసభ్యులు, అభిమానులు



పెనుకొండ/శ్రీసత్యసాయి(చైతన్యరథం): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పరిటాల రవీంద్ర(పరిటాల రవి) తన జీవి తాన్ని త్యాగం చేశారని, పేదల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పేదల కోసం, వెనుక బడిన అనంతపురం జిల్లా అభివృద్ధికోసం పరిటాల రవి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో పరిటాల రవి కాంస్యవిగ్రహం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరిటాల రవి జయంతి సందర్భంగా శనివారం పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్‌లో ఆయన కాంస్య విగ్రహాన్ని మంత్రి సవిత ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. పరిటాల సతీమణి, ఎమ్మెల్యే పరిటాల సునీత, తనయుడు శ్రీరామ్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎంఎస్.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన బాటలో నడిచిన పరిటాల రవి పేదల బాగు కోసం తన జీవితాన్ని త్యాగంచేశారన్నారు. వెనుక బడిన అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం రవన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. పరిటాల రవి బడుగు, బలహీనవర్గాల ఆశా జ్యోతిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేదలగుండెల్లో రవన్న చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు. సమసమాజ నిర్మాణంకోసం ఆయనచేసిన సేవలు భావి తరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ మహనీయుడి కాంస్య విగ్రహం ఏర్పాటుతో తన జీవితం ధన్యమైందన్నారు. తన కుటుంబానికి, పరి టాల రవి కుటుంబానికి సత్సంబంధాలు ఉన్నాయన్నారు.తన రాజకీయ అరంగేట్రం రవన్న సూచన,స్ఫూర్తితోనే జరిగిందన్నారు. పరిటాల రవి చూపిన దారిలోనే ఆయన సతీమణి,ఎమ్మెల్యే సునీత, తనయు శ్రీరామ్ పనిచేస్తూ పేదలఅభ్యున్నతి కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు.

### మంత్రి సవిత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

అంతకుముందు పట్టణంలోని ఓ పెట్రోల్ బంక్ నుంచి మంత్రి సవిత ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దర్గా సర్కిల్ వరకు సాగింది. ర్యాలీలో పరిటాల రవి సతీమణి, ఎమ్మెల్యే సునీత, ఎమ్మెల్యే సురేంద్ర బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలొచ్చారు. జోహర్ రవన్న అంటూ కార్యకర్తల చేసిన నినాదాలతో పెనుకొండ మార్మోగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పలువురు ప్రజాప్రతినిధులు, పరిటాల రవి అభిమానులు, కుటుంబసభ్య లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంపై

# వివాదాలు తగవు

- రెండు జిల్లాల మధ్య చిచ్చుకు కొందరి యత్నాలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

తూర్పునాయుడుపాలెం (చైతన్యరథం): పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలాన్ని వివాదాల్లోకి లాగడం మంచిదికాదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హితవు పలికారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి స్వామి మాట్లాడుతూ శ్రీశైలం ఆలయాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని మీడియాలో వస్తున్న ప్రచారాలపై స్పందించారు. కొంతమంది రెండు జిల్లాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి పశ్చిమ ప్రాంతాలతో మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదించాం.



శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపాలన్న ప్రతిపాదనలేదు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి వస్తున్న ప్రతిపాదనలపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుంది. ఈ అంశంపై రెండు జిల్లాల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ అంశంపై ఎవరూ మీడియాలో దుష్ప్రచారం చేయొద్దని మంత్రి స్వామి విజ్ఞప్తి చేశారు.

# హంద్రీ-నీవాతో సీమలో జలసిరులు

| సాగునీటి ప్రాజెక్టులు | చంద్రబాబు హయాంలో (2014 - 2019) కోట్లల్లో | జగన్ పాలనలో (2019 - 2024) కోట్లల్లో | కూటమి పాలనలో (2024 - 2025) కోట్లల్లో |
|---|---|---|---|
| హంద్రీ-నీవా | రూ.4,182 | రూ.515.78 | రూ.3,870 |
| రాయలసీమ ప్రాజెక్టులు | రూ.12,441 | రూ.2,011 | రూ.6,613.12 |
| రాష్ట్ర ప్రాజెక్టులు | రూ.79,742.98 | రూ.22,307.35 | రూ.18,019 |



సీమ రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎక్కడో 738 కి.మీ. దూరంలో ఉన్న కృష్ణమ్మ తల్లి తమ చేలల్లో సందడి చేస్తుంటే రైతుల మోముపై చిరునవ్వులు మొలకెత్తాయి. పంటలు వేస్తే వర్షం కోసం ఆకాశంవైపు చూడటమే తప్పు... నేలపై పారే నీటి కోసం చూడని ఆ కళ్లు... నేడు అపర భగీరథుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో కృష్ణమ్మ జలాలకు హారతులు ఇచ్చి రావమ్మ కృష్ణమ్మ అంటూ స్వాగతం పలుకుతున్నారు. 1987లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవాకు ప్రాణం పోస్తే... నేడు చంద్రన్న ఆ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి రాయలసీమ ప్రజల శాశ్వత సాగునీటి కష్టాలకు ముగింపు పలికారు. నలుగురు ముఖ్యమంత్రులవల్ల కాని పనిని చంద్రబాబు సారథ్యంలో సాధ్యమైంది.

సీమలో కరువు కాటకాలను ప్రారదోలేందుకు, వలసలను నివారించేందుకు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయాన్ని కాపాడుతూ, పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారు. హంద్రీనీవా కాలువలకు ఏడాదిలోనే ఫేజ్ 1, ఫేజ్ 2 పనుల కోసం రూ.3,890 కోట్లు ఖర్చు చేశారు. 12 ఏళ్ల తర్వాత 12 పంపుల ద్వారా సాగునీటిని విడుదల చేశారు. 40 టీఎంసీ నీరు నేడు సీమ జిల్లాల్లో జలసవ్వడులు చేస్తూ కుప్పం చివరి వరకు పారుతోంది. సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. మార్చి 29, 2016లో అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు. నేడు కృష్ణమ్మ నీటితో సీమలో జల పరవళ్లు తొక్కుతున్నాయి.

## ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ఉత్తుత్తి ప్రారంభోత్సవం

పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ వరదలకు విధ్వంసమైతే, ఏడాది వరకు రహస్యంగా ఉంచి ఉలుకు పలుకు చేయనివాడు, అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33మంది ప్రాణాలు వరదల్లో కలిసిపోతే పరామర్శించనివాడు, పులిచింతల, ఎర్రకాలువ గేట్లు తెగిపోతే కనీసం సమీక్ష కూడా చేయని వాడు... హంద్రీ-నీవా ద్వారా 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పం నియోజకవర్గానికి మాత్రం ఎన్నికలకు నెల రోజుల ముందు నీళ్లు ఇచ్చానని ప్రచారం చేసుకున్నాడు. ప్రాజెక్ట్ కాలువలను అభివృద్ధి చేయకుండా, నిధులు కేటాయించకుండా, కాలువల ఆధునీకరించకుండా కుప్పం దాకా నీళ్లు తీసుకెళ్లామని వైసీపీ నేతలు అబద్ధాలు చెప్పారు. ఇది వారి దిగజారుడు తనానికి నిదర్శనం. చేసింది ఏంలేకపోయినా గొప్పలు చెప్పడంలో జగన్‌రెడ్డిని మించినవాడు లేడు. రాయలసీమ ప్రాజెక్ట్‌లను ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసి.. నేడు సీమకు నీళ్లు ఇచ్చింది మేమేనంటూ తప్పుడు ప్రచారం చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకున్నారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఐదేళ్ల కాలంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది శూన్యం. కుప్పంలో హంద్రీనీవా ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు ఒక డ్రామా ఆడి.. సాయంత్రానికే జగన్‌రెడ్డి పరువు పోగొట్టుకున్నాడు. ఇప్పుడు చెప్పిన విధంగా టీడీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి వేగంగా పనులు చేయిస్తుంటే జీర్ణించుకోలేని జగన్‌రెడ్డి.. యథావిధిగా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నాడు. ఇంతకన్నా దిగజారుడు తనం మరొకటి ఉండదు. ఐదేళ్లపాటు సీమకు ఏంచేశాడో చూసే ప్రజలు 2024లో ఓట్లతో బుద్ధిచెప్పారు. మళ్లీ ఇప్పుడు అవే అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ఈసారి ఆ సీట్లు కూడా రావని జగన్ గ్రహించాలి.

## అధికారంలో ఉండి సీమ ప్రాజెక్టులకు చేసింది ఏంటి?

ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశాడు. 2021 నవంబర్ 18న వైసీపీ అధినేత సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 33మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా ఆ విషయం జగన్‌రెడ్డికి పట్టలేదు. 2024 మే వరకు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. కానీ నేడు హంద్రీనీవాతో కుప్పంకు నీళ్లు ఇచ్చానని చెప్పుకుంటున్నాడు. 2021లో చిత్రావతి బ్యాలెన్సింగ్ జలాశయం దిగువన ఉన్న రోడ్డు, ఇతర కట్టలు కొట్టుకుపోయాయి. 2020 ఆగస్టు, 2021 సెప్టెంబరు నెలల్లో శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లపైనుంచి నీరు పొంగి పొర్లినా ఎలాంటి చర్యలు లేవు. 2021లో పింఛా ప్రాజెక్టు మట్టికట్ట కూడా కొట్టుకుపోయింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దెబ్బతింది. వీటి నిర్వహణను పట్టించుకోకుండా ఎన్నికల వేళ తలాతోక లేని రాయలసీమ ఎత్తిపోతల పథకం అంటూ కొత్తనాటకానికి తెరతీశాడు. కేంద్రం అనుమతులు నిరాకరించడంతో తోకముడిచాడు. ఇలా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు చేసింది గుండుసున్నా మాత్రమే. హంద్రీనీవాకు రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయకుండా నేడు కుప్పంకు నీటిని ఇచ్చామని బులుగు పత్రికలో చెప్పుకోవడం దారుణం. అసలు రాయలసీమ ప్రాజెక్టులపై వైసీపీ నేతలు కానీ నాయకులు కాని గుండెలమీద చేయి వేసుకొని ఇది చేశామని చెప్పే దమ్ము లేదు. రాజకీయ విమర్శలు తప్పితే... చేసిన ఒక్క పనీ లేదు. రాయలసీమలో ఏ సాగునీటి ప్రాజెక్ట్ చూసినా ఎన్టీఆర్, చంద్రబాబులే గుర్తుకువస్తారు. ఆ విధమైన పరిపాలనతో సీమ ప్రజల కన్నీళ్లు తుడిచి హంద్రీనీవాతో చంద్రన్న నీరు పారించారు.

## రాయలసీమ ప్రాజెక్టులకు రూ.6,613 కోట్ల నిధులు:

రాయలసీమలో సాగు బాగుపడిందంటే అది తెలుగు దేశం ప్రభుత్వం చొరవతోనే. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా సుజల స్రవంతి వంటి సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించిందే తెలుగు దేశం ప్రభుత్వం. నేడు వాటిని పూర్తి చేసి సీమ ప్రజలకు సాగు, తాగునీటిని అందజేస్తోంది. గుండ్రేవుల ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4,530 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేశారు. 2025-26 ఆర్థిక బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యధికంగా రూ.6,613 కోట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయింపులు జరిపారు.

## మాట నిలబెట్టుకున్న చంద్రన్న

మాటిచ్చినట్టే.. వంద రోజుల్లో హంద్రీనీవా కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.3,890 కోట్లతో చేపట్టిన పనులకుగాను రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. ప్రస్తుతం ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1,600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు ఆస్కారం ఏర్పడింది. కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షలమంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నేడు సీమలో కృష్ణమ్మ జలసవ్వడులు చేస్తున్నాయంటే అది విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు కార్యదక్షత నిదర్శనం.

| జిల్లా / ప్రాంతం | ప్రాజెక్ట్ పేరు | ఖర్చు / ప్రతిపాదిత నిధులు (రూ. కోట్లు) |
|---|---|---|
| రాష్ట్ర స్థాయి | తెలుగుగంగ | ఖర్చు: రూ.406.46 కోట్లు<br>ప్రతిపాదన: రూ.840.30 కోట్లు |
| రాష్ట్ర స్థాయి | హంద్రీ-నీవా సుజల స్రవంతి | రూ.3,243.64 కోట్లు<br>(నిరుడు: రూ.1,586.18 కోట్లు) |
| కడప జిల్లా | గాలేరు-నగరి | రూ.488.57 కోట్లు |
| | పులివెందుల కాలువ (కెనాల్) స్కీం | రూ.170.69 కోట్లు |
| | మైలవరం కాలువ | రూ.4.25 కోట్లు |
| అనంతపురం జిల్లా | తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ స్టేజ్ 1 | రూ.37 కోట్లు |
| | తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ స్టేజ్ 2 | రూ.3.23 కోట్లు |
| కర్నూలు జిల్లా | తుంగభద్ర ఎల్‌ఎల్‌సీ | రూ.32 కోట్లు |
| | కెసీ కాలువ | రూ.183.89 కోట్లు |
| | ఎస్‌ఆర్ విభాగం-తెలుగు ఎస్‌ఆర్బీసీ | రూ.9.02 కోట్లు |
| | గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ | రూ.34.06 కోట్లు |
| | గాజుల దిన్నె | రూ.11.98 కోట్లు |
| | తాగునీటి చెరువులు (68) | రూ.37 కోట్లు |



రాజుపేట వద్ద ఉన్న ఈ చిన్న గేటునుంచే జగన్ రెడ్డి కుప్పంకు నీళ్లు ఇచ్చానని చెప్పుకుంటున్నారు.
ఈ గేట్ చూస్తే అర్థం చేసుకోవచ్చు ఒక్కరోజు సెంటింగ్ అని

# వైసీపీ నేత భూ కబ్జా




- పొలంలోకి రాకుండా అడ్డుకుంటున్నారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- రీ సర్వేలో ఇతరుల రికార్డుల్లోకి భూమి
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

మంగళగిరి(చైతన్యరథం):తమ గ్రామంలో తమ సొంత భూమిని చినకాని గణేష్ అనే వైసీపీ నాయకుడు కబ్జా చేసి పొలంలోకి రాకుండా అడ్డుకుంటున్నాడని శ్రీకాకుళం జిల్లా గార మండలం రామచంద్రపురం అగ్రహారం గ్రామానికి చెందిన దండుపాటి యర్రయ్య ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజావినతుల్లో అర్జీ ఇచ్చి సమస్యను పరిష్కరిం చాలని కోరారు. పొలానికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని, వారి వద్ద పొలానికి సంబంధించిన పత్రాలు లేవని తెలిపారు. కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ అర్జీలు స్వీకరించారు.

## పొలాన్ని ఆన్‌లైన్ చేయాలి

తమ పొలం అన్నసముద్రం గ్రామం ఇలాకాలో ఉంది. గత 50 ఏళ్లుగా సాగు చేస్తున్నాం. తమ పొలాన్ని ఆన్‌లైన్ చేయాలని ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం చౌటపాచర్ల గ్రామానికి చెందిన కసిరెడ్డి సంజీవరెడ్డి వినతిపత్రం ఇచ్చారు. తమ గ్రామం లో రీ సర్వేలో భూమి విస్తీర్ణంలో వ్యత్యాసం వచ్చిందని ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఈదులగూడెం గ్రామానికి చెందిన నాయుడు వెంకట శివప్రసాద్ తెలిపారు. తన భూమికి దక్షిణ వైపు ఉన్న సర్వే నం.183/1లో నాయుడు శ్రీనివాసరావుకు 1.96 సెంట్లు మాత్రమే ఉండగా ఎల్పీఎమ్ నెం.1091లో 2.173 సెంట్లు నమోదు కావడంతో తన భూమిలోని కొంత భాగం వారి రికార్డుల్లో చేరిందని తెలిపారు. తమ భూమి మొత్తాన్ని తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

## భూమి అమ్మాలని బెదిరిస్తున్నారు

తన కుటుంబానికి బందారుపల్లి శివారు గరికపాడు పరిధి లో సర్వే నెం.810/1లో 1.25 ఎకరాలు కుటుంబసభ్యుల పేర్లపై కలిపి 13.75 సెంట్ల భూమి ఉందని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాసరావు తెలిపారు. అనారోగ్యం కారణంగా 15 సెంట్ల భూమిని కౌలు ఇచ్చి దానికి వేసిన ఫెన్సింగ్ ఏర్పాటు చేశాను. సదరు భూమికి దక్షిణంవైపు భూమి కలిగిని ఏరువ దేవేంద్రారెడ్డి అలియాస్ బూస్, అతని తండ్రి ఏరువ భాస్కరరెడ్డి ఫెన్సింగ్ రాళ్లను ధ్వంసం ఫెన్సింగ్ తీగలు తీసివేశారు. భూమి అమ్మక పోతే పంట వేయనివ్వమని బెదిరించారు. తనను కులం పేరుతో దూషిస్తూ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరాడు.

## భూమికి కొలతలు వేయించండి

తమ గ్రామంలో పూర్వీకుల సంపాదనలో భాగంగా ఉన్న సర్వే నెంబర్ 271/3లో 25 సెంట్ల స్థలంలో తమ తల్లి రిజి స్ట్రేషన్ ద్వారా ఇచ్చిన సుమారు 13 సెంట్లు స్థలాన్ని అన్యా క్రాంతం చేయడానికి కొందరు అగ్ర కులస్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రకాశం జిల్లా దొనకొండ మండలం కొచ్చెర్లకోట గ్రామానికి చెందిన షేక్ జబ్బర్ పీరా ఫిర్యాదు చేశారు. తన దరఖాస్తుపై మండల సర్వే యరుతో సరైన కొలతలు వేయించమని అడిగినప్పటికీ రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.



# బెదిరింపులకు భయపడను

- వైసీపీ మీడియాలో అసత్య ప్రచారం
- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): తుది శ్వాస వరకు ప్రజల కోసం పని చేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. వైసీపీ సోషల్ మీడియా బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదన్నారు. రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు.. అంటూ నెల్లూరుకు చెందిన కొందరు రౌడీషీటర్లు మాట్లాడుతున్న ఓ వీడియో శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే.ఈనేపథ్యంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. వైసీపీ సోషల్ మీడియాకు ఇది కొత్త కాదన్నారు. సొంత కుటుంబ సభ్యులను చంపించే సంప్రదాయం తమది కాదన్నారు. ఆస్తులు, అంతస్తుల కోసం తోడబుట్టినవారిని వేధించే సంప్రదాయం మాదికాదు. విద్యార్థులపై ఆనాడు రౌడీయిజం చేస్తుంటే విద్యార్థి నేతగా తరిమితరిమి కొట్టాం. రౌడీలు, గూండాలకు భయపడే తత్వం నాది కాదు.నాతోపాటు నా కుటుంబ సభ్యులకు చాలా బెదిరింపులు వచ్చాయి. ఏ బెదిరింపులకూ లొంగకుండా గట్టిగా నిలబడ్డా. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. ప్రజలు, నా వెంట నడిచే కార్యకర్తల కోసం దేన్నయినా ఎదుర్కొంటానని కోటంరెడ్డి అన్నారు.



## గుమ్మడికాయల దొంగెవరంటే...

హత్య ప్లాన్ వీడియో చూసిన తర్వాత నాకు అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు. వీడియో చూశాక షాక్‌కు గురయ్యాను. నేరచరిత్ర కలిగిన కొందరి మధ్య జులై 1న ఈ సంభాషణలు జరిగాయి. అందులో ఒకరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అన్నారు. మరొకరు చంపేద్దాం అన్నారు. ఇంకొకరు ఉదయం మాట్లాడదాం అన్నారు. ఎమ్మెల్యేగా కాదు.. ఒక పౌరుడిగా అడుగుతున్నా. రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అన్నారు కదా.. ఆ డబ్బు ఎవరు ఇస్తారు. పోలీసు విచారణలో అది తేలాలి. ఒక పక్క ఈవీడియో అన్ని న్యూస్ ఛానల్లో వస్తుంటే.. మరోపక్క గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లుగా.. వైసీపీ మీడియా,రోత పత్రిక దుర్మార్గంగా అసత్య కథనాలు సృష్టించాయి. వీడియోలో ఉన్న మాటలు నిజం కాదా. నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కుట్ర చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అధికారం కోసం సొంతవాళ్లనే హతమార్చిన డీఎన్ఏ మీది.. మాది కాదు. ఇలాంటి బెదిరింపులకు భయపడే వాణ్ని కాదు. నన్ను ధిక్కరిస్తే అణిచివేస్తా అన్నందుకు జగన్ సీఎంగా ఉన్నప్పుడు 16 నెలల ముందే బయటకు వచ్చా. నన్ను, నా తమ్ముడ్ని బండికి కట్టేసి లాగుతా అని బోరుగడ్డ అనిల్ బెదిరించినప్పుడే భయపడలేదు. ఏదో ఒక రోజు మరణం తప్పదు. చావు అంటే భయపడుతూ బతకడం మాకు తెలియదు. నేను టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నా.. వైసీపీకి ప్రత్యర్థిగా ఉన్నాను. నన్ను హత్య చేస్తే ఎవరికి ప్రయో జనం, నన్ను హత్య చేయాలని ఎవరు కుట్ర పన్నారు? అన్నది పోలీసులే తేల్చాలి. వైసీపీ మీడియా గత కొంత కాలంగా నాపై విషం చిమ్ముతోంది. దానిని బట్టి కుట్ర వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇక పోలీసులూ ఎక్కడా వైఫల్యం చెందలేదు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. పోలీసులు కచ్చితంగా పనిచేస్తున్నారు కాబట్టే వీడియో బయటకొచ్చింది. అందులో ఒకరు ఇప్పటికే ఓ కేసులో అరెస్ట్ అయ్యారు.

# విజయవంతంగా జాతీయ క్రీడా దినోత్సవం

- 2 వేల మంది క్రీడాకారులతో నిర్వహించాం
- 24,142 మందిని పోటీల్లో భాగస్వామ్యం చేశాం
- రూ.33 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందజేశాం
- వచ్చే ఏడాది 3 లక్షల మందిని భాగస్వామ్యం చేస్తాం
- గత ప్రభుత్వ బకాయిలు రూ.16కోట్లు విడుదల చేశాం
- ఇకనుంచి ఒక క్రీడకు ఒక సంఘం మాత్రమే ఉండాలి
- ఉద్యోగాలకు ఫేక్ సర్టిఫికెట్లు పెట్టిన వారిపై కేసులు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

విజయవాడ(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం క్రీడాకారులను గౌరవిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్టణంలోని ఏయూ కన్వెన్షన్ హాలులో 2 వేల మంది క్రీడాకారులతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. క్రీడా దినోత్సవాన్ని అత్యంత విజయ వంతంచేసిన క్రీడాకారులు, శాప్ అధికార యంత్రాంగం,సిబ్బంది,కోచ్‌లు అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ గతానికి భిన్నంగా ఈ ఏడాది నేషనల్ స్పోర్ట్స్ డేను విశాఖలో ఘనంగా నిర్వహిం చామన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా జాతీయ, అంత ర్జాతీయ క్రీడా ప్రముఖులు వచ్చారు. గతంలో స్పోర్ట్స్ డే అంటే డీఎస్ఏల్లో ర్యాలీ చేసి తూతూమంత్రంగా నిర్వహించేవారు. కానీ నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా శాప్ తొలిసారిగా అమరావతి ఛాంపియన్‌షిప్ పేరుతో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించిందన్నా రు. ఈ పోటీల్లో 24,121 మంది క్రీడాకారులను భాగస్వామ్యం చేశామని, వచ్చే ఏడాది నేషనల్ స్పోర్ట్స్ డేలో 3 లక్షల మందిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయిం చామన్నారు. గత వైసీపీ ప్రభు త్వం క్రీడాకారులకు బకాయిలు పెట్టిన రూ.16 కోట్లను క్రీడా దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం విడుదల చేసింద న్నారు. అలాగే స్పోర్ట్స్ డే పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో నిర్వ హించిన అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు రూ.33 లక్షలు నగదు ప్రోత్సాహకాలు అందజేసినట్లు వివరించారు.



## క్రీడాకారులకు అన్యాయం జరగనివ్వం

రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు అన్యాయం జరగనివ్వం. క్రీడాకోటా కింద కేటాయిస్తున్న నియామకాలను ప్రభుత్వం నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా చేపడుతుంది. మెగా డీఎస్సీకి సంబం ధించి 421 పోస్టులు స్పోర్ట్స్‌కు కేటాయించాం. దరఖాస్తు చేసుకు న్న వారిలో 870కి పైగా ఫేక్ సర్టిఫికెట్లు వచ్చాయి. వాటిపై చర్య లు తీసుకుంటాం. ప్రభుత్వ నియామకాల కోసం ఫేక్ సర్టిఫికెట్లు పెట్టిన క్రీడాకారులు, ఫేక్ సర్టిఫికెట్లు జారీ చేసిన అసోసియేషన్లపై కేసులు తప్పవని హెచ్చరించారు. శాప్ గుర్తింపు లేని అసోసియే షన్ల తరపున ఆడిన క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారని, క్రీడా సంఘాలు కూడా శాప్ నిబంధనలకు అనుగుణంగా పనిచే యాలని సూచించారు. క్రీడాసంఘాలు క్రీడాకారులను ఇబ్బందు లు పెట్టొద్దని, ప్రతి ఆరునెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహి స్తామన్నారు. రెండు, మూడు క్రీడా సంఘాలు ఉంటే కుదర దన్నారు. ఒక క్రీడకు ఒక సంఘం మాత్రమే ఉండాలని, లేకుంటే శాప్ జోక్యం చేసుకుంటుందని, గత పాలకుల మాదిరిగా శాప్ ఉండదన్నారు. క్రీడా సంఘాలు క్రీడల నిర్వహణను ధనార్జనగా భావిస్తే కుదరదన్నారు. ఆడుదాం ఆంధ్రా స్కామ్‌పై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక వెళ్లిందని, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసు కుంటుందో వేచి చూస్తున్నామన్నారు.

## ఎన్ఆర్ఐలు ముందుకురావాలి

ఏపీలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టర్ ఎస్.వేణుగోపాల్‌ను ప్రోత్సహిస్తూ అమెరికాలోని టాంపా సిటీకి చెందిన ఎన్ఆర్ఐ యడ్లపల్లి రాకేష్ పీ-4 విధానం ద్వారా రెండేళ్ల పాటు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడా కారుడిని దత్తత తీసుకున్న ఎన్ఆర్ఐను శాప్ చైర్మన్ అభినం దించారు. రాకేష్‌ను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన ఎన్ఆర్ఐలు కూడా క్రీడలను, క్రీడాకారులను దత్తత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఎస్.సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మీ మాయ మాటలకు కాలం చెల్లింది బొత్సా

## ఉత్తరాంధ్రలో వైసీపీ చేసిన అభివృద్ధి ఎక్కడో చూపించండి : మాజీమంత్రి కళా ఎద్దేవా



చీపురుపల్లి, (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రాలో మీరు చేశామని చెబుతున్న ఘన కార్యాల్లో ఒక్క పనైనా చూపించగలరా అని బొత్స సత్యనారాయణకు చీపురుపల్లి శాసనసభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట రావు నిలదీశారు. ప్రజలను నమ్మించే మాటలకు కాలం చెల్లిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉత్తరాంధ్రాలో ఎన్ని పనులు చేపట్టామనేది మీరు వస్తే చూపించ గలమని అన్నారు. ఏ పనీ చేయలేని మీరు తెలుగు దేశం పార్టీ పై విమర్శించే హక్కులేదని పేర్కొన్నారు. ప్రజా ధనాన్ని దోచుకోడానికే మీరు కాలం గడిపారే తప్ప, ప్రజల అవసరాలు తీర్చేందుకు ఆలోచన చేయలేదని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడే హక్కు వైసీపీకి లేదని గట్టిగా చెప్పారు. దీనికోసం 13,000 కోట్లు రూపాయల పేకేజీ వచ్చిన సంగతి మీకు తెలిసి ఉంటుందన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ అనకాపల్లిలో 2 లక్షల కోట్ల వ్యయంతో వస్తున్నదని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి 20 వేల కోట్ల రూపాయిలు ఏటా పన్నుల రూపంలో ఆదాయం రానుందని అన్నారు. ఈ కర్మాగారం వల్ల 15 వేల మందికి ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీని ఎన్టీపీసీ సమీపంలో 85 వేల కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారని తెలిపారు. భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర గణనీయంగా అభివృద్ధి జరగనుందన్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి 6 లైన్ల రోడ్డు రానుందని చెప్పారు. అదేవిధంగా పారాదీప్ నుంచి కూడా 6 లైన్ రోడ్డు రానుందన్నారు. దీంతో విశాఖపట్నానికి రవాణా సౌకర్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఫలితంగా పోర్టులకు బాగా రద్దీ పెరుగుతుందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కూడా మంజూరు అయ్యిందని చెప్పారు. ముఖ్య మంత్రి విజన్‌తో ఇవన్నీ సమకూరుతున్నాయని అన్నారు. అదేవిధంగా విశాఖలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లక్ష కోట్ల వ్యయంతో నిర్మాణాలు జరగనుందన్నారు. వైసీపీ హయాంలో ఋషికొండ నిర్మాణాలకు 450 కోట్లు ఖర్చు చేశారని లెక్కలు చూపించి ఏడాది కాక ముందే నిర్మాణాలు పాడవుతున్నాయని, ఈ బండారాన్ని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ బయట పెట్టారని గుర్తుచేశారు. స్కామ్‌ల ప్రభుత్వానికి పని చేసే ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని హితవు పలికారు.



ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ స్థాయి ఎస్టీ సంక్షేమ కమిటీల సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

# ముంపు సమస్యకు సత్వరం పరిష్కారం

## బాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శంకర్ హామీ





శ్రీకాకుళం, (చైతన్యరథం): నగర శివారు ప్రాంతాలైన తిలక్ నగర్, గోవిందనగర్, ఎస్బీఐ కాలనీ తదితర ప్రాంతాలు చాపురం పంచాయతీ తదితర ప్రాంతాల్లో ముంపు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన తిలక్ నగర్, గోవిందనగర్, ఎస్బీఐ కాలనీ తదితర ప్రాంతాలలో శనివారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికలతో మాట్లాడుతూ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని నీటిని పూరి స్థాయిలో తొలగించే చర్యలు చేపడతామన్నారు. అలాగే దశాబ్దల కాలంగా ఈ ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి కూడా ముంపునకు గురవుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సమస్య పరిష్కారంకి అధికారులతో కలిసి చర్చించడం జరిగిందని భవిష్యత్తులో ఈ పరిస్థితి పునరావృతం కాకుండా పరిష్కార చర్యలపై దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఖాళీ ప్రదేశాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం వలన రోగాలు ప్రభులే అవకాశం ఉందన్నారు. కావున అధికారులు నిలువ నీటిని సకాలంలో తొలగించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజలు జ్వరాలు బారిన పడకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని చెప్పారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు, పంచాయతీ కార్యకర్తలు, స్థానికులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమలకు ప్రభుత్వం చేయూత

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

సారవకోట, (చైతన్యరథం): సారవకోట మండలం, బుడితి జంక్షన్ లో గురు శిష్య హస్తశిల్ప ప్రాశిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక నైపుణ్యాలతో కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం చేయూతను అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బుడితి ఇత్తడి, కంచు వస్తువుల తయారీలో పేరుగాంచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ , సారవకోటపీఏసీఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పోన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పోన్నాన శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అన్నదాతల అభివృద్ధికి సోపానాలు పీఏసీఎస్‌లు

సారవకోట, (చైతన్యరథం): బుడితి పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతులకు అన్ని రకాలైన సేవలను, ఆర్థిక అవసరాలను తీరుస్తూ వారి అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు దోహదపడతాయని అన్నారు. బుడితి పిఏసిఎస్ చైర్మన్ గా పొన్నాన బాలకృష్ణ నాయుడు, డైరెక్టర్లుగా మెండ సూరన్నాయుడు, బోర ధనుంజయ్‌లతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. పీఏసీఎస్‌లను మరింత అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత చైర్మన్‌దేనని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని, ఎరువులు, పురుగుల మందులు అందిస్తూ, పండించే పంటను కొనుగోలు చేయడం ద్వారా వారి అభివృద్ధిలో పిఏసిఎస్‌లు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రైతుల హక్కులను కాపాడటం, వారి సంక్షేమాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు గారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ గారు, సారవకోట పిఏసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ గారు, పోన్నాన సీతారాంనాయుడు గారు, సర్పంచ్ పోన్నాన శంకరరావు గారు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ గారు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, సీఈఓ గారు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తి పథకానికి మహిళా జన నీరాజనాలు



## హోం మంత్రి వంగలపూడి అనిత

వేంపాడు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అన్న దానికి నిదర్శనం స్త్రీశక్తి పథకం అని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు ఉచిత ప్రయాణం చేస్తూ ఆర్థికంగా వెసులుబాటు అందుకుంటున్నారన్నారు. మహిళా లోకం స్త్రీశక్తి పథకానికి నీరాజనాలు పలుకుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభలకు మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనకాపల్లి జిల్లా వేంపాడు వద్ద జరిగిన స్త్రీశక్తి విజయోత్సవ సభలో మంత్రి పాలొన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన ఆడపడుచులు.. తమకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వం మహిళల్లో అభద్రతా భావాన్నిపెంచింది. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆడపడుచులకు ఆర్థిక వెసులుబాటు కల్పించి కుటుంబాలకు మేలు చేస్తోందన్నారు.




# బాలికల వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

సారవకోట, (చైతన్యరథం): బుడితిలో 94 లక్షల రూపాయలతో నిర్మించిన వసతి గృహాల భవనాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వసతి గృహాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు గారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ గారు, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ గారు, పోన్నాన సీతారాంనాయుడు గారు, సర్పంచ్ పోన్నాన శంకరరావు గారు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ గారు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తి పథకంతో మహిళల సాధికారత

## కాకినాడ సిటీ నియోజకవర్గం స్త్రీ శక్తి సభలో వనమాడి కొండబాబు, జ్యోతుల నవీన్




కాకినాడ, (చైతన్యరథం): ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వనమాడి కొండబాబు, జ్యోతుల నవీన్, పేరాబత్తుల రాజశేఖర్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో పరలోవ పేటలో "స్త్రీ శక్తి సమావేశం" నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలపై పలువురు మహిళలు ప్రసంగించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, నారా లోకేష్ గారు ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942 కోట్ల రూపాయల భారం పడుతుందని, ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందిని, బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకం తల్లికి వందనం అని, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా కల్పించారని, తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం స్త్రీ శక్తి అమలు తర్వాత మహిళల ప్రయాణం సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చు అని, ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందిని, రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తూతున్నారని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకునే మహిళలకు వెసులుబాటు కలుగుతుందని, గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు,






ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం వారికి లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం పేద కుటుంబాల్లో ఆర్థిక పొదుపును తీసుకురావడమే కాకుండా శుభకార్యాలకు, తీర్థయాత్రలు చేసే మహిళలు, వృద్ధులకు ఎంతో ప్రయోజనకరం జరుగుతుందిని, దీపం పథకం ద్వారా మహిళలకు వంటింటి కష్టాలను దూరం చేసిందని, నేడు దీపం 2 ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందిని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, తుమ్మల సునీత, గుజ్జు దుర్గ, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, వడిసెల దాలమ్మా, దేవు జయలక్ష్మి, రిక్కా లక్ష్మి, నల్లూరి తులసి, మూగు చిన్ని, పిర్ల లక్ష్మి ప్రసన్న, ముత్యాల రాణి, తిరిది ఎల్లయమ్మ, కలగా సువర్ణ, బుర్రా అప్పలనర్సమ్మ, పెదపాటి కుమారి, బుంగా నూకాలమ్మ, డబ్బీరు జగదాంబ, వీరంరెడ్డి వెంకట లక్ష్మి, మారిశెట్టి రాజ్యలక్ష్మి, పట్నాల రాఘవమ్మ, చెక్కా సత్యవతి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మరో మెట్టు స్త్రీశక్తి పథకం

## మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు



మచిలీపట్నం, (చైతన్యరథం): ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం మంత్రి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు పద్మావతి విశ్వవిద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడకుండా దీపం పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74 శాతం బస్సులను కేటాయించారని, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు 1500 నుంచి 2000 రూపాయల నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలని, డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చిన డబ్బుతో ఎంఎస్ఎం ఈ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం పట్ల మహిళల్లో అద్భుతమైన స్పందన ఉందన్నారు. రానున్న రోజుల్లో మహిళలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టబోతోందని వాటన్నిటిని మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డు సృష్టించామని ప్రతి ఒక్క ఇంటిలో అందరూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. గతంలో మచిలీపట్నం విజయవాడకు 4 వరుసల జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేశామన్నారు. అలాగే నేడు మచిలీపట్నం విజయవాడకు 6 వరుసల జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్ ఘట్కరితో మాట్లాడామని, 2600 కోట్ల రూపాయల వ్యయంతో ఆ రహదారి మంజూరు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె వరకు 45 కిలోమీటర్ల రైల్వే లైన్ పొడిగింపు కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం 3 నెలల క్రితం కేంద్ర మంత్రితో మాట్లాడామని అన్ని ప్రయత్నాలు చేశామని 2 సంవత్సరాలలో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం పోరాటం చేసిన బందరు నివాసి కొక్కిలిగడ్డ కోదండరామయ్య చనిపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తి పథకం విజయవంతం అయిందన్నారు. రాష్ట్రంలో 10,500 బస్సులు ఉండగా అందులో 75 శాతం 8,500 బస్సులను మహిళల కోసం ఉచిత బస్సు పథకానికి కేటాయించామన్నారు. తాము అనుకున్న అంచనాలు మించిపోయాయని, రోజుకు ఆర్టీసీకి 5 కోట్ల రూపాయల నష్టం వస్తుందని అంచనా వేశామని, అయితే 7.5 కోట్ల రూపాయల నష్టం వస్తుందన్నారు. ఇప్పటివరకు 2 కోట్ల 40 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. గతంలో బస్సులలో మహిళలు పెద్దగా లేకుండా వెలవెలబోయే వన్నారు. ప్రయాణించేది తక్కువగా ఉండేదని నేడు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తుండడంతో మహిళలు అధికంగా ప్రయాణం చేస్తున్నారన్నారు.

ప్రస్తుతం ఉన్న బస్సులు చాలక పోవడంతో మరో 1,380 కొత్త బస్సులను సరఫరా చేయాలని ఉత్తర్వులు ఇచ్చామన్నారు. దశలవారీగా బస్సులు పెంచే ఏర్పాటు చేస్తామన్నారు. బస్సుల కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా బందరువాసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు జీ ధనలక్ష్మిని మంత్రి , ఆర్టీసీ చైర్మన్ ఘనంగా శాలువతో ఘనంగా సత్కరించారు. తదనంతరం మహిళా లబ్ధిదారులకు మంత్రివర్యులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మహిళలతో కలిసి మంత్రివర్యులు, ఆర్టీసీ చైర్మన్ గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి మంత్రి మహిళలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీడీఏ పీడీ హరిహరనాథ్, ఆర్టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎం పెద్దిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు అనిత, సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ గోపు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, స్థానిక నాయకులు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా పాలనలో మహిళలకే అగ్రతాంబూలం

**స్త్రీశక్తి పథకం విజయోత్సవంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, భారీగా హాజరైన మహిళలు**




పెనమలూరు, (చైతన్యరథం): కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో స్త్రీశక్తి పథకం విజయోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెనమలూరు శాసనసభ్యుడు బోడే ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్త కావాలని ఆకాంక్షించారు. ప్రతి మహిళ పేదరికంలో ఉండకూడదని వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు మహిళల అభ్యున్నతి కోసమే అని అన్నారు.

మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, డీఎస్సీ పరీక్షలలో మహిళలు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించడం చూస్తుంటే పురుషులకు ఏమైనా అన్యాయం జరుగుతుందా అనే విధంగా చంద్రబాబు మహిళలకు పెద్దపీట వేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, అమరావతి ఉద్యమాన్ని ముందుండి నడిపించింది మహిళలు అని తెలిపారు. చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు చేసినప్పుడు రోడ్డుపై పోరాటాలు చేసింది కూడా మహిళలు అని, కూటమి విజయం మహిళలదే అని తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్నీ కూడా సూపర్ సక్సెస్ అయ్యాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సూపర్ సక్సెస్ అయ్యింది అన్నారు.

తమ అంచనాకు మించి మహిళలు ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టిన 14 రోజుల్లో 94 కోట్ల 50 లక్షలు రూపాయలు మహిళలకు లబ్ధి చేకూరింది అన్నారు. 10500 బస్సులు ఉంటే అందులో 8500 బస్సులు మహిళల ఉచిత ప్రయాణానికి కేటాయించడం జరిగిందన్నారు. 1350 ఎలక్ట్రిక్ బస్సులు బుక్ చేయడం జరిగిందని అవి రాగానే మహిళలు ఏసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ పథకం ప్రభుత్వానికి ఎక్కడ భారం అని తాము భావించడం లేదని అన్నారు స్త్రీలకు ఆస్తిలో హక్కు కల్పించింది, డ్వాక్రా సంఘాలు నెలకొల్పింది, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లో పోటీ చేసే విధంగా ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. ప్రస్తుతం 70 శాతం మహిళలు ఉచిత బస్సులు ప్రయాణిస్తున్నారని దానికి అనుగుణంగా సిబ్బందిని రిక్రూట్ చేసుకుంటామన్నారు.

# అరిటాకుల్లో భోజనం.. ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం

ఆత్రేయపురం, (చైతన్యరథం): కోనసీమ తిరుమల వాడపల్లి దేవాలయంలో ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు చేపట్టారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా సంయుక్త కమిషనర్, ఉప కమిషనర్, కమిషనర్ క్యాడర్లో ఉన్న ఆలయ ప్రాంగణాలను ప్లాస్టిక్ రహితంగా మార్చాలన్న దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు డీసీ క్యాడర్లో ఉన్న వాడపల్లి మేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీకారం చుట్టారు. ఆలయంలో శనివారం 10 వేల నుంచి 15 వేల వరకు, మిగతా రోజుల్లో నిత్యం 3 వేల నుంచి 5 వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తుంటారు. వీరికి గతంలో ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనాలు వడ్డించేవారు. ప్రస్తుతం స్టీల్ కంచంలో అరటి ఆకులను వేసి అన్నప్రసాదం పెడుతున్నారు. త్వరలో పూర్తిగా అరటి ఆకులు వినియోగించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులకు అరటి ఆకు, కుట్టుడు ఆకుతో తయారుచేసిన కప్పుల్లో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. లడ్డూ, పులిహోర ప్రసాదాలను కాగితం సంచుల్లో అందజేస్తున్నారు. ఆలయ సమీపంలోని దుకాణాల్లో పాలిథిన్ సంచులు విక్రయించరాదని వ్యాపారులకు నోటీసులు అందజేశాం. తహసీల్దార్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాం. దేవస్థానంలో ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్లాస్టిక్ కవర్లు తీసుకురావద్దని భక్తులను కోరుతున్నాం. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నట్లు బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. క్షేత్రంలో మైక్ లో ప్రచారం చేస్తున్నాం.



# నెల్లూరు వీధుల్లో స్త్రీ శక్తి సింహనాదం

## భారీ ర్యాలీలో - థ్యాంక్యూ సీఎం సార్ అంటూ హెూరెత్తిన నినాదాలు

## తన సతీమణి రమాదేవితో సహా ర్యాలీలో పాల్గొన్న పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ







**సంక్షేమ పథకాలను అమలు చేయడం అన్ని ప్రభుత్వాలు చేసే పనే. కానీ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చినా, ఖజానా ఖాళీ చేసి వెళ్లినా.. ఏమాత్రం తడబడకుండా పథకాల అమలు విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకుంది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను పట్టాలెక్కించింది. అధికారంలోకి వచ్చీ రాగానే పెన్షన్ల పెంపు ద్వారా తన చిత్తశుద్ధి నిరూపించుకుంది. పెన్షన్లు పెంచడమే కాదు, బకాయిలు కూడా చెల్లించి మంచి మనసు చాటుకున్నారు సీఎం చంద్రబాబు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా అందరికీ పెన్షన్లు పెంచారు. ఏడాదికి రూ. 33వేల కోట్లు కేవలం పెన్షన్లకోసమే ఖర్చు చేయడం ఈ ప్రభుత్వం ఘనత అనే చెప్పుకోవాలి. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలుంటే అందరికీ పథకాన్ని వర్తింపజేయడం మరో సాహసం అనే చెప్పాలి. ప్రతి పిల్లవాడికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.20వేలకు పెంచింది. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ ఫైలుపై చేసి ఏడాదిన్నరలోనే రిక్రూట్ మెంట్ కూడా పూర్తి చేసి 16వేలమందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వబోతోంది కూటమి ప్రభుత్వం. ఇవన్నీ ప్రచారం కోసం చెబుతున్న మాటలు కాదు, ప్రచార ఆర్భాటాలు ఎంతమాత్రం కాదు. హామీలు అమలైన వేళ మహిళామణులు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు నగర వీధుల్లో మహిళలు ప్రభుత్వనికి ధన్యవాద ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హెూరెత్తించారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నెల్లూరు నగరంలో జరిగిన ఈ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయింది. 5వేలమంది వస్తారని అంచనా వేస్తే.. దాదాపు 10వేలమందికి పైగా ర్యాలీలో పాల్గొన్నారని మంత్రి నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆధ్వర్యంలో మహిళా నేతలు కదం తొక్కారు.మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నెల్లూరు సిటీ నియోజకవర్గ మహిళా క్లస్టర్లు కపిర రేవతి ,విజయమ్మ ,శ్రీలక్ష్మి, అంచురు జానకి, మంజుల, శిల్పా, చందన, గౌసున్నీసా, డిప్యూటీ మేయర్ తాహసీన్ ఇంతియాజ్, బీజేపీ, జనసేన నేతలు, మహిళా కార్పొరేటర్లు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెల్లూరు పుర వీధుల్లో సూపర్ సిక్స్–సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ మహిళలు ముందుకు కదిలారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మహిళా నేతలు ప్రసంగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలులో పెట్టిన సీఎం చంద్రబాబుకు పొంగూరు రమాదేవి ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని చెప్పారు. దానికి నిదర్శనం నెల్లూరు పురవీధుల్లో కనపడిన మహిళలేనని అన్నారు. మహిళలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి చెప్పామని, అప్పట్లో ప్రత్యర్థులు తమని హేళన చేశారని, నిధులు లేవన్నారని, కానీ ఇప్పుడు ఆ పథకాలను అమలు చేసి చూపించామని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ చెప్పారు. మాజీ సీఎం జగన్ పరదాల ముఖ్యమంత్రి అని, ఆయన ఎప్పుడూ జనంలోకి రాలేదని విమర్శించారు. నిధులున్నా లేకపోయినా తమ సీఎం చంద్రబాబు పథకాలు అమలు చేసి చూపించారన్నారు. గత ప్రభుత్వహయాంలో నెల్లూరు నుంచి మంత్రి అయిన వారు ఖజానా ఖాళీ అని చెప్పారని, కానీ నేటి మంత్రి నారాయణ హయాంలో నెల్లూరుకి నిధుల వెల్లువ వచ్చిందన్నారు. నారాయణ మాటలు చెప్పే మంత్రి కాదని, పనిచేసే మంత్రి అని వివరించారు. ఈ కార్యక్రమానికి వచ్చి, మహిళలకు మద్దతిచ్చిన మంత్రి నారాయణకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనం అని మంత్రి నారాయణ అన్నారు. 2014–2019 మధ్య కాలంలో నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. 2014–19 నుంచి రూ.960 కోట్లు ఖర్చు పెట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు 90శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని, ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన నిధుల్ని విడుదల చేయించామని నారాయణ చెప్పారు. రూ.165 కోట్లు విడుదల చేయించి నెల్లూరుని సుందరంగా మార్చనున్నట్లు తెలిపారు. డిసెంబర్ చివరిలోగా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ పూర్తవుతుందని, మరో ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. దోమలు లేని నగరంగా నెల్లూరుని మార్చేస్తున్నట్టు చెప్పారు. నిధులు ఉండి పథకాలు అమలు చేయలేదని, కేవలం ఇచ్చిన మాట కోసమే సూపర్ సిక్స్ పథకాలను ఇంత త్వరగా అమలులోకి తెచ్చామని మంత్రి నారాయణ చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చిందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి ఉంచారన్నారు. అయినా కూడా తాము పథకాలు అమలు చేశామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని చెప్పారు. స్త్రీ శక్తి ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.





# సంక్షేమ పాలనా సారథి సీఎం చంద్రబాబు

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెల్లడి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి మమ్మల్ని చంపేద్దామనుకున్నాడు

## పులివర్తి సుధారెడ్డి, భాస్కరరెడ్డి గంజాయికి అడ్డాగా తయారు చేశాడు : సిద్ధార్థరెడ్డి

చంద్రగిరి, (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహణకు పిలుపునివ్వడంతో వందల సంఖ్యలో కాదు వేల సంఖ్యలో స్వచ్ఛందంగా హాజరవడంతో ఈ పథకం ఎంత విజయవంతమైందో తెలుస్తోందన్నారు.. కూటమి ప్రభుత్వానికి మహిళాలోకం ఈ విధంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అధినాయకుడు, వారి నాయకులు కుటుంబ పాలనలు కొనసాగించి రాష్ట్ర ఖజానాను దోచుకొని... దాచుకున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికను... మన ముందు తరాల వారిని గుర్తించి పాలన కొనసాగిస్తారన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో భవిష్యత్తు ప్రణాళికతో పాలన ఉంటుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు చేదోడు వాదోడు అవుతుందన్నారు.ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధిని చంద్రగిరిలో చేసి చూపించామన్నారు. ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ మీ ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగానే మెలుగుతా అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి... ప్రజా సమస్యలు తీర్చడమే తన ముఖ్య ఉద్దేశ్యమని నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు నిర్వహించి వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని వెల్లడించారు. తిరుపతి జిల్లాలో అనేక రకాల పరిశ్రమలు వస్తున్నాయన్నారు. అందులో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో మీ అందరికీ అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నానన్నారు. ఆదర అభిమానాలు అన్ని మా కుటుంబంపై ఉన్నాయన్నారు. అందుకు ఈ సభకు వచ్చిన మహిళా లోకమే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహాయం సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన వ్యక్తి ఒక్కరికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. గత వైసీపీ పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనకు తన కుటుంబానికి చాలా ద్రోహం చేశాడన్నారు. తమ కుటుంబాన్ని లేకుండా చేద్దామనుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు దయ, ప్రజల ఆశీస్సులతో ... ధైర్యంతోనే బ్రతికి బయటపడ్డామని పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళకు తాను తోడుగా ఉంటానన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ వైసీపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండన్నారు. నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం జరుగుతుందని పుకార్లను నమ్మకండన్నారు. ప్రజలు తోడుగా ఉన్నంతవరకు న్యాయ పోరాటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సిద్ధారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని అన్యాయాలకు, అక్రమాలకు అడ్డాగా తయారు చేశారన్నారు. గంజాయితో యువతను సర్వనాశనం చేశారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వాటన్నింటికీ చెక్ పెట్టారన్నారు. చంద్రగిరి అభివృద్ధి పై దృష్టి సారించారన్నారు.





# నీళ్ళిమ్మంటే సినిమా సెట్టింగులేశాడు

**జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం, కుప్పానికి నీళ్ళిచ్చిన సీఎం చంద్రబాబు**

**కనగానపల్లి మండలంలో హంద్రీనీవా కాల్వ వద్ద జలహారతి**



కనగానపల్లి, (చైతన్యరథం): కుప్పం ప్రాంత ప్రజలు తమ ప్రాంతానికి నీళ్లు ఇవ్వమంటే.. గతంలో జగన్ రెడ్డి సినిమా సెట్టింగులు వేసి డ్రామాలకు తెర లేపారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పానికి హంద్రీనీవా నీళ్లు చేరుకున్న నేపథ్యంలో ఆయన ఇవాళ జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు సంఘీభావంగా కనగానపల్లి మండలం, తగరకుంట సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద ఎమ్మెల్యే సునీత పుష్పాభిషేకం, జలహారతి కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైతులు, మహిళలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎక్కడో ఉన్న శ్రీశైలం నుంచి కుప్పం వరకు హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు తీసుకెళ్లారంటే దీని వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. గత కొన్నేళ్లుగా తమ నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు అందుతోందని.. ఇప్పుడు కూడా ప్రధాన చెరువులతో పాటు గొలుసు కట్టు చెరువులకు కూడా నీరు ఇస్తున్నారన్నారు. తమ ప్రాంత రైతులతో పాటు అన్ని ప్రాంతాల వారు సంతోషంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. ఇప్పుడు కుప్పం ప్రాంత రైతుల ఆనందం చూస్తుంటే.. మా ప్రాంత రైతులు కూడా సంతోష పడుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు మా ప్రాంతాలకు నీరు ఇస్తూ.. ఆ తర్వాత తన నియోజకవర్గానికి నీరు తీసుకెళ్లారన్నారు. గతంలో జగన్ రెడ్డి ఆర్భాటంగా చంద్రబాబు కుప్పానికి నీరు తీసుకురాలేదని.. నేను తీసుకొచ్చానంటూ డ్రామాలు చేశారన్నారు. కానీ ఆ రోజు కాల్వల్లో మట్టితో సహా కొట్టుకుపోయిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. చంద్రబాబు జగన్ రెడ్డిలా షోలు చేసే వ్యక్తి కాదని.. శాశ్వత పరిష్కారం దిశగా ఇప్పుడు పూర్తి స్థాయిలో నీరు ఇచ్చి చూపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు..



పెనుకొండ మాజీ మంత్రి, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా పెనుకొండ పట్టణం మడకశిర రోడ్డులోని పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, అల్లుడు శశిభూషణ్ పటేల్



పీలేరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన స్త్రీశక్తి పథకం(సూపర్ సిక్స్ సూపర్ హిట్ )విజయోత్సవ సభలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తదితరులు**

పాణ్యం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించింది.. ఈ క్రమంలో పాణ్యం నియోజకవర్గం నుండి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, నియోజవర్గ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డిపాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు**

మడకశిర, (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 14.52 వేల విలువైన చెక్కులను 44 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నిర్విఘ్నంగా గణేశ్ ఉత్సవాలు

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరులోని లస్సీ సెంటర్ లో లస్సీ సెంటర్ మొబైల్స్ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి, టీడీపీ నేతలు అమ్రుల్లా, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు రసూల్ తో కలసి దర్శించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లస్సీ సెంటర్ గణేశ్ మిత్ర మండలి నిర్వాహకులు వేమ హజరత్ కుమార్, కందుకూరు పృద్వీరాజ్, పడవల సునీల్ అర్జున్, రాజు, అభిమన్యు, తదితరులు టీడీపీ నాయకులు శివ ఆచారి, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె ఉమారెడ్డి వర్ధంతి

**పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు**

అనంతపురం, చైతన్యరథం): మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి స్వర్గీయ పల్లె ఉమా 7వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో స్వర్గీయ పల్లె ఉమ ఘాట్ వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు వియాన్ , వన్యా , మాజీ మంత్రి పల్లె వియ్యంకులు కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్య రాణి, పల్లె కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ పార్థసారథి, సత్యసాయి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ గంపన్న, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్,టీడీపీ క్రిస్టియన్ జిల్లా అధ్యక్షుడు స్వామి దాస్, సింగల్ విండో అధ్యక్షులు సావినీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైసీపీ, బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

రక్తదాన శిబిరం

పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా మల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి, బాలాజీ , పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు, సిబ్బంది, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష, త్రిలోక్, టీడీపీ నాయకులు రమేష్, బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సురేష్‌తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జగదీష్ కాటమయ్య వేమయ్య యాదవ్ జాఫర్, నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు సిపిఎం పెద్దిరెడ్డి, రాభూపాల్, నాగేంద్ర, అనంతపురం నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్, రాంప్రసాద్, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్ కే, జేఎన్టీయూ ప్రొఫెసర్లు, పాల్గొన్నారు.



# భారత్‌లో జపాన్ షింకన్‌సెన్..

ప్రధాని మోదీ జపాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని షిగెరు ఇషిబాతో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. వీరి అజెండాలో బుల్లెట్ రైలు అంశం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ముంబయి–అహ్మదాబాద్ మధ్య నడిచే షింకన్సెన్ బుల్లెట్ రైల్‌పై నే అందరి దృష్టి నెలకొంది. బుల్లెట్ రైలు కోచ్లను నిర్మించే సెండాయ్లోని లోహొకు షింకన్సెన్ ప్లాంట్ ను ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ సందర్శించారు. ఈ అధునాతన ట్రైన్ కోసం అక్కడ శిక్షణ పొందుతున్న భారతీయ డ్రైవర్లతో మోదీ ముచ్చటించారు.

**ఈ షింకన్సెన్ విశేషాలు..**

భారత్‌లోనే తొలి హైస్పీడ్ ట్రైన్ నెట్ వర్క్ అయిన ఇది.. ఫ్రాన్స్, చైనా, దక్షిణ కొరియా, తుర్కియే, స్పెయిన్, జర్మనీ, ఇటలీ తదితర దేశాల సర్వీసుల ను పోలి ఉంటుంది. ఈ నెట్‌వర్క్ బుల్లెట్ ట్రైన్లను గంటకు 250 కి.మీలకు పైగా వేగంతో నడుపుతారు. ఇందుకోసం వీటికి ప్రత్యేక ట్రాకులు అవసరం. 5 షింకన్సెన్ సిరీస్‌ను కొనుగోలు చేయాలని భారత్ తొలుత ప్రణాళికలు వేసింది. అయితే.. ప్రాజెక్టులో ఆలస్యం, జపాన్లో సాంకేతిక పురోగతి కారణంగా భారత్కు అత్యాధునిక ఎఫ్10 షింకన్ సెన్ సిరీస్‌ను అందించనున్నారు. షింకన్సెన్ అంటే జపనీస్ భాషలో 'కొత్త ట్రంక్ లైన్' అని అర్థం. వీటిని జపాన్‌లో 1964నుంచి నడిపిస్తున్నారు.ఇప్పటి వరకు ఎటువంటి ప్రమాదానికి గురి కాలేదు. భూకంపాలను తట్టుకునే సామర్థ్యం ఈ రైలుకు ఉంది. భూ ప్రకంపనల సమయంలో రైలు పట్టాలు తప్పకుం డా.. ఇందులో ప్రత్యేకమైన ఎల్ ఆకారపు వాహన గైడ్స్ ఉంటాయి. 5డీ సిరీస్‌లతో పోల్చితే 10లో ఎక్కువ ఫీచర్లు ఉంటాయి. ఎక్కువ లగేజీ స్థలం, వీల్చైర్ ప్రయాణికుల కోసం ప్రత్యేక విండో సీట్లు ఉంటాయి. ఎక్కువ మంది ప్రయాణం చేలా ఇందులో సౌకర్యవంతమైన సీటింగ్ ఏర్పాట్లు ఉండను న్నాయి. తూర్పు జపాన్ రైల్వే రూపొందించిన ఈ10 గరిష్ఠ వేగం గంటకు 320 కి.మీ. 55 గరిష్ఠ వేగం కూడా ఇంతే. దీనిని ఎలక్ట్రానిక్‌గా పరిమితం చేయకపోతే.. గరిష్ఠ వేగం 360 కి.మీ వరకూ ఉండొచ్చు. 5తో పోల్చితే ఈ 10లో అడ్వా న్స్డ్ బ్రేకింగ్ సిస్టమ్ ఉంటుంది. ట్రైన్ ఆగే దూరాన్ని 15 శాతం తగ్గిస్తుంది. ట్రాక్ల చుట్టూ ఎక్కువ జన సంచారం ఉండే భారత్ కోసం ఇది కీలకమైన అప్‌గ్రేడ్. ముంబయి–అహ్మదా బాద్ హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్‌కు ప్రధాని మోదీ, అప్పటి జపాన్ ప్రధాని షింజో అబే గుజరాత్‌లోని సబర్మతి వద్ద 2017లో శంకుస్థాపన చేసిన విషయం. తెలిసిందే. దేశంలోనే తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు అహ్మదాబాద్– ముంబయి మధ్య పను లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటి భాగం గుజరాత్‌లో 20 27లో ప్రారంభం కానుండగా.. 2028లో పూర్తిస్థాయి మార్గం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. రెండు నగరాల మధ్య 508 కి.మీ దూరాన్ని దాదాపు రెండు గంటల ఏడు నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

◆ బుల్లెట్ రైలు ప్రత్యేకతలివే..



# యుద్ధం ఆపడానికే ప్రయత్నిస్తాం: జెలెన్‌స్కీతో మోదీ

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. ట్రంప్ చర్చలు జరిపినా యుద్ధం ఆగలేదు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ఈ విషయంలో కలుగజేసుకునే అవకాశం కనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం చైనాలో ఉన్నారు. ఆదివారం చైనాలోని టియాన్‌జిన్ పట్టణంలో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమిట్‌లో పాల్గొంటారు. ఈ సమిట్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా పాల్గొంటారు. ఇలాంటి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ జెలెన్‌స్కీకి ఫోన్ చేశారు.



**యుద్ధం ఆపడానికి ప్రయత్నిస్తాం..**

ప్రధాని నరేంద్ర మోదీ టెలిఫోన్ ద్వారా జెలెన్‌స్కీతో మాట్లాడారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధ ప్రస్తావన తెచ్చారు. దేశంలోని పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రష్యాతో యుద్ధం ఆపడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మాట్లాడటం సంతోషంగా ఉంది. తాజా పరిణామాలపై ఆయన అభిప్రాయాలను విన్నాను. శాంతియుతంగా యుద్ధానికి వీలైనంత త్వరగా ముగింపు పలకడానికి సహకరిస్తామని చెప్పాం. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాం' అని పేర్కొన్నారు.

# శాశ్వత శత్రువులు..మిత్రులు ఉండరు: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: ఆత్మనిర్భర్ భారత్, రక్షణ రంగంలో స్వయం సమృద్ధి అత్యావశ్యకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదని, శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని నొక్కి చెప్పారు. అమెరికాతో టారిఫ్ ఉద్రిక్తతలు, ప్రధానమంత్రి మోదీ చైనా పర్యటనలో నేపథ్యంలో ఇండియా–చైనా సంబంధాలపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని ఆదివారం నాడిక్కడ జరిగిన ఓ జాతీయ మీడియా సదస్సులో రాజ్‌నాథ్ వివరించారు. మన వ్యూహాత్మక అవసరాలకు అనుగుణంగా ఆత్మనిర్భరత అనేది చాలా ముఖ్యం. మనకు శాశ్వత శత్రుత్వం, శాశ్వత మిత్రత్వం అనేది ఉండదు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యపరంగా యుద్ధం తరహా పరిస్థితి ప్రస్తుతం ఉంది. అమెరికా అధ్యక్షుడు భారత్ వస్తువులపై 50 శాతం సుంకం విధించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఇండియా రాజీ పడదు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా భారతదేశం రైతులు, చిన్న వ్యాపారులు, దుకాణదారులు, పశువుల పెంపకందారులు, సాధారణ ప్రజానీకం ప్రయోజనాలకు నిరంతరం ప్రాధాన్యత నిస్తుంది. ఇండియా ఎవరినీ శత్రువుగా భావించదు.

# చొరబాట్ల స్పెషలిస్ట్ ఖేల్ ఖతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలు మరో విజయాన్ని సాధించాయి. గురెజ్ సెక్టార్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కీలక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. చొరబాట్ల స్పెషలిస్ట్, 100కు పైగా చొరబాట్లకు కారకుడు, ఉగ్రవాద క్యాడర్‌లో హ్యూమన్ జీపీఎస్‌గా పిలవబడే బాగూఖాన్‌ను ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు కాల్చిచంపాయి. సమందర్ చాచాగా కూడా పాపులర్ అయిన బాగూఖాన్ 1995 నుంచి పాక్ ఆక్రమిత కశ్మీర్ నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఎలాంటి క్లిష్ట మార్గాలలోనైనా ఉగ్ర మూకలను భారత్‌లోకి చొరబడేలా ఇతను సహాయం చేసేవాడు. నౌషెరా నార్ ఏరియాలో మరో ఉగ్రవాదితో కలిసి చొరబాటు ప్రయత్నం చేస్తుండగా భద్రతా దళాలు శనివారం నాడు కాల్చిచంపాయి. సెక్యూరిటీ గ్రిడ్ వర్గాల సమాచారం ప్రకారం, గురెజ్ సెక్టార్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 100కు పైగా చొరబాట్లకు బాగూఖాన్ సూత్రధారిగా వ్యవహరించాడు. ఆ ప్రాంతంలోని రహస్య మార్గాలు అణువణువునా తెలిసి ఉండటంతో చొరబాటు యత్నాలన్నీ దాదాపు విజయవంతమయ్యాయి. బాగూఖాన్ హిజ్బుల్ కమాండర్‌గా ఉన్నప్పుడు గురెజ్ సెక్టార్ నుంచి నియంత్రణ రేఖ వెంబడి దేశంలోకి చొరబడేందుకు ఉగ్ర సంస్థలకు సహకరించేవాడు. ఏళ్ల తరబడి భద్రతా బలగాల కళ్లుకప్పి తిరుగుతున్న బాగూఖాన్ అదృష్టం తాజా చొరబాటు యత్నంలో తిరగబడింది. భద్రతా బలగాలు మట్టుబెట్టడంతో అతని ఆటకట్టింది. దీంతో నౌషెరా ఏరియాలోని ఉగ్రసంస్థల లాజిస్టికల్ నెట్‌వర్క్‌కు గట్టిదెబ్బ తగిలింది.



# పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న ధన్‌ఖడ్

న్యూఢిల్లీ: మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తాజాగా మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కోసం రాజస్థాన్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి దరఖాస్తు చేసుకున్నారు. ధన్‌ఖడ్ 1993 నుంచి 1998 వరకూ కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పదవీ కాలం కంటే ముందుగానే ఆరోగ్య కారణాల రీత్యా ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నట్టు రాజస్థాన్ అసెంబ్లీ సెక్రటేరియట్ ధ్రువీకరించింది. ఈ దరఖాస్తును ఆమోదించే ప్రక్రియ మొదలైనట్టు తెలుస్తోంది.రాజస్థాన్ ప్రభుత్వ పెన్షన్ స్కీమ్ ప్రకారం, మాజీ ఎమ్మెల్యేలకు వారి పదవీకాలం ఆధారంగా పెన్షన్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. ధన్‌ఖడ్‌కు రూ.42,000 వరకూ నెల వారీ పెన్షన్ రావచ్చని తెలుస్తోంది. అదనంగా ఉచిత వైద్య సౌకర్యం, ప్రయాణ అలవెన్సులు, అసెంబ్లీ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తారు. ఇతర అడ్మినిస్ట్రేటివ్ సౌకర్యాలు కూడా ఉంటాయి. ధన్‌ఖడ్‌కు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది.



## సీఎం అభ్యర్థిగా ప్రకటించుకున్న తేజస్వి


పాట్నా: బీహార్‌లో విపక్ష మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వి యాదవ్ తన పేరును ప్రకటించుకున్నారు. అరాలో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమక్షంలో తేజస్వి ఈ ప్రకటన చేశారు. సీఎం అభ్యర్థిత్వంపై వేదికపై ఉన్న రాహుల్ గాంధీ ఎలాంటి కామెంట్ చేయకుండా మౌనంగా ఉండిపోయారు. మహాకూటమిలో కాంగ్రెస్, ఆర్జేడీ భాగస్వాములుగా ఉన్నాయి.

## గుండెపోటుతో ప్రాణం విడిచిన గుండె డాక్టర్..



ఓ కార్డియాక్ సర్జన్ డ్యూటీలో ఉండగానే గుండెపోటుతో చనిపోయాడు. ఈ సంఘటన తమిళనాడులో ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రాడ్లిన్ రాయ్ చెన్నైలోని సవీత మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో కార్డియాక్ సర్జన్‌గా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ప్రతీరోజూలాగే బుధవారం కూడా డ్యూటీకి వెళ్లాడు. ఆస్పత్రిలో రౌండ్లు వేస్తూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఛాతిలో నొప్పితో కుప్ప కూలిపోయాడు. తోటి డాక్టర్లు వెంటనే రాయ్‌కి సీపీఆర్ చేశారు. ఐసీయూకు తీసుకెళ్లి చికిత్స మొదలెట్టారు. వాళ్లు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది.

## పార్లమెంటు కాంప్లెక్స్‌లో జగన్నాథ రథ చక్రాలు



న్యూఢిల్లీ: ఒడిశా సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నంగా పూరీ జగన్నాథుని రథ చక్రాలను పార్లమెంటు ఆవరణలో ఏర్పాటు చేయనున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పూరీ జగన్నాథుని ఆలయాన్ని ఇటీవల సందర్శించిన సందర్భంగా పార్లమెంటు ఆవరణలో జగన్నాథ రథ చక్రాలను ఏర్పాటు చేయాలని శ్రీ జగన్నాథ ఆలయ యంత్రాంగం ఒక ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనకు ఓం బిర్లా ఆమోదం తెలిపినట్టు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఎస్‌జేటీఏ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పధీ సోషల్ మీడియాలో ఎక్స్‌లో వెల్లడించారు.

## ఇండియన్ రైల్వే 150 పండుగ ప్రత్యేక రైళ్లు

న్యూఢిల్లీ: రాబోయే వరుస పండుగల సీజన్‌ను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే 150 పూజా స్పెషల్ రైళ్లను నడుపనుంది. దేశవ్యాప్తంగా ప్రధాన మార్గాల్లో 2,024 ట్రిప్పులు ఈ రైళ్లు ప్రయాణం చేయనున్నాయి. సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 30 వరకూ ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతారు.

**సౌత్ సెంట్రల్ మార్గంలో అత్యధికం**

దక్షిణ మధ్య రైల్వే అత్యధికంగా 48 రైళ్లను నడుపనుంది. 684 ట్రిప్పులు పూర్తి చేస్తుంది. ఈ నిర్ణయంతో ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ నుంచి ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఏటా పండుగ సీజన్‌లో బీహార్‌కు పెద్దఎత్తున ప్రయాణికులు తరలివెళ్తుండటాన్ని దృష్టిలో ఉంచుకుని ఈస్ట్ సెంట్రల్ రైల్వే 588 ట్రిప్పులతో 14 రైళ్లను నడుపనుంది. పాట్నా, గయ, దర్భంగా, ముజఫర్‌పూర్ వంటి ప్రధాన నగరాలను కలుపుతూ ఈ రైళ్లు ప్రయాణిస్తాయి.

**ఏ జోన్ నుంచి ఎన్ని?**

దక్షిణ మధ్య రైల్వే–48 రైళ్లు (హైద్రాబాద్, సికింద్రాబాద్, విజయవాడ రూట్లలో), తూర్పు మధ్య రైల్వే–14 రైళ్లు (పాట్నా, గయ, దర్భంగా, ముజఫర్‌పూర్ రూట్లలో), ఈస్టర్న్ రైల్వే–24 రైళ్లు (కోల్‌కతా, సీల్దా, హౌరా మార్గాల్లో), వెస్టర్న్ రైల్వే–24 రైళ్లు (ముంబైన సూరత్, వడోదర రూట్లలో), సదరన్ రైల్వే– 10 రైళ్లు (చెన్నై, కోయంబత్తూరు, మదురై రూట్లలో – 66 ట్రిప్పులు) నడుపుతారు. అదనంగా ప్రత్యేక సర్వీసులు భువనేశ్వర్, పూరి, సంబల్‌పూర్ (ఈస్ట్ కోస్ట్ రైల్వే), రాంచీ, టాటానగర్ (సౌత్ ఈస్టర్న్ రైల్వే) ప్రయాగరాజ్, కాన్పూర్ (నార్త్ సెంట్రల్ రైల్వే), బిలాస్‌పూర్, రాయపూర్, భోపాల్, కోటకు నడుపుతారు.

**సూరత్–కోల్‌కతా ప్రత్యేక రైళ్లు**

వెస్టర్న్ రైల్వే సూరత్ సహా పలు గమ్యస్థానాలకు 24 రైళ్లను నడుపనుండటంతో గుజరాత్‌కు వెళ్లే ప్రయాణికులకు కూడా సౌకర్యంగా ఉంటుంది. అదేవిధంగా ఈస్టర్న్ రైల్వే కోల్‌కతా, సీల్దా, హౌరా మధ్య 24 రైళ్లను 198 ట్రిప్పులు నడుపనుంది. కాగా, ఇది మొదటి విడత ప్రకటన అని ఇండియన్ రైల్వేస్ వివరణ ఇచ్చింది.

# భళా.. నరేంద్ర మోదీ!

- చైనా మీడియా, నెటిజన్ల ప్రతిస్పందన
- ట్రంప్‌ను సమర్థంగా ఎదుర్కొన్నారంటూ ప్రశంసలు
- భారత్ -చైనా బంధానికి కొత్తమలుపు అంటూ వ్యాఖ్యలు
- చైనాలో అడుగుపెట్టిన భారత ప్రధాని మోదీ



షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సుకు హాజరుకానున్న ప్రధాని మోదీ ఏడేళ్ల తర్వాత తొలిసారి చైనా పర్యటనకు వెళ్లారు. మోదీ రాకపై అక్కడి మీడియా, సోషల్ మీడియాలో ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది. అమెరికా సుంకాల ఒత్తిడికి వ్యతిరేకంగా మన ప్రధాని తీసుకున్న వైఖరిపై పలువురు హర్షం వ్యక్తంచేశారు. "ఏడేళ్ల తర్వాత భారత ప్రధాని చైనాలో పర్యటిస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్-చైనా సంబంధాలు స్పష్టంగా మలుపుతిరిగాయి" అని ఆ దేశ సోషల్ మీడియా వీబోలో ఒక పోస్ట్ దర్శనమిచ్చింది. అమెరికా సుంకాల పట్ల మోదీ తీసుకున్న చర్య ఈసారి చాలా కఠినంగా ఉందని షార్ట్ వీడియో షేరింగ్ సోషల్ మీడియా వేదిక డౌయిన్‌లో ఒక నెటిజన్ స్పందించారు. "50 శాతం అమెరికా సుంకాలపై దృఢవైఖరి ప్రదర్శిస్తూ.... రాజీపడేందుకు మోదీ నిరాకరించారు. నాలుగుసార్లు ట్రంప్ కాల్స్‌ను తిరస్కరించారు. ఇది నిజంగా అమెరికాను గందరగోళానికి గురిచేసింది" అంటూ పలువురు కామెంట్లు పెట్టారు. నాగరికతలపరంగా చైనా-భారత్ భాగస్వాములుగా కొనసాగొచ్చు.. ఎస్సీవో సదస్సుతో రెండుదేశాల సంబంధాలు మెరుగుపడే అవకాశం ఉందంటూ చైనా డెయిలీ స్పందించింది. రెండుదేశాలు దగ్గరకావడం ఒక ఉమ్మడి బాధ్యత కూడా అంటూ గ్లోబల్ టైమ్స్ రాసుకొచ్చింది.

అయితే తాజాగా పరిణామాలపై కొందరు అనుమానాలు వ్యక్తంచేశారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తమపై దండయాత్రకు దిగిన జపాన్‌పై విజయం సాధించినందుకు గుర్తుగా చైనా నిర్వహించనున్న విక్టరీ డేకు ఎస్సీవోకు వచ్చే నేతలంతా దాదాపుగా హాజరుకానున్నారు. "కానీ భారత ప్రధాని మాత్రం హాజరుకావడం లేదు. దీనినిబట్టి చూస్తుంటే. చైనాతో స్నేహం చేయడం భారత్‌కు నిజంగా ఇష్టమేనా..?" అని ఓ నెటిజన్ అనుమానం వ్యక్తంచేశారు. మరోవైపు జపాన్ పర్యటనకు వెళ్లి తర్వాత మోదీ చైనాకు వెళ్లారు. దీనిని నెటిజన్లు ప్రస్తావించారు. 'రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ దురాక్రమణకు ప్రతిఘటన పేరుతో వచ్చేనెల 3న ఈ విక్టరీడేను నిర్వహిస్తున్నారు. జపాన్ వ్యతిరేక సూచనలు ఉన్న ఈ వేడుకలో పాల్గొనవద్దని ప్రపంచ నాయకులను టోక్యో కోరింది. ఇక, ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్సీవో సదస్సులో మోదీ పాల్గొననున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో సమావేశం కానున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకువచ్చేందుకు భారత్- చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మన ప్రధాని అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయం తెలిసిందే..

## చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన తియాన్‌జిన్‌కు చేరుకున్నారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. చైనాలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటన కొనసాగిందని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ఈ పర్యటన సందర్భంగా భారత్- జపాన్‌ల మధ్య దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్టు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం సహా కీలకమైన ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలువంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.



## ట్రంప్.. ఏమైనట్టు!?

ట్రంప్ కోసం నెటిజన్లు సోషల్ మీడియాను జల్లెడ పడుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనారోగ్యంపై ఇటీవల వార్తలు ఎక్కువయ్యాయి. ఈనేపథ్యంలో ట్రంప్ బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో 'మిస్సింగ్' వార్తలు జోరందుకున్నాయి. కొద్ది రోజులుగా ట్రంప్ మీడియా ముందుకురాలేదు. ఏదైనా చెప్పాలనుకుంటే 'ట్రూత్' ద్వారానే వెల్లడిస్తున్నారు. వారాంతమైన ఆగస్టు 30, 31 తేదీల్లోనూ ఎలాంటి పబ్లిక్ ఈవెంట్లు వైట్‌హౌస్ షెడ్యూల్లో లేకపోవడంతో అనుమానాలు మరింత పెరిగాయి. ట్రంప్ అనారోగ్యంపై వార్తలు వస్తున్న నేపథ్యంలో.. ఆయన చేతిపై గాయాలు కనిపించడంతో పలువురు సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "గత 24 గంటలుగా ట్రంప్ కనిపించలేదు. మరో రెండు రోజులు కూడా ఎలాంటి పబ్లిక్ మీటింగులు లేవు. అసలు ఏం జరుగుతోంది?" అని ఓ వ్యక్తి ఎక్స్‌లో పోస్టు పెట్టాడు. ఇవన్నీ ఊహాగానాలేనని.. ఆయన ఎంతో చురుగ్గా ఉన్నారని ఆయన ట్రూత్ సోషల్ పోస్టులు చెబుతున్నట్టు మరికొందరు అంటున్నారు. సెప్టెంబర్ 1న కార్మిక దినోత్సవం ఉన్నందున ఆయన ఈ వీకెండ్‌లో లాంటి బహిరంగ కార్యక్రమాలకు హాజరుకావడం లేదని పలువురు చెబుతున్నారు. ఇక 79 ఏళ్ల ట్రంప్ అనారోగ్యంపై తరచూ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇటీవల ట్రంప్ చేతిపై గాయంతో కనిపించింది. గతంలో ఈ గాయాన్ని దాచడానికి ఆయన చేతికి మేకప్ వేసుకొని కనిపించారు. దీనిపై ట్రంప్ వైద్యుడు సీన్ బార్బబెల్లా స్పందించారు. ఆ గాయం నిజమేనని అంగీకరిస్తూ.. తరచుగా కరచాలనం చేయడంవల్ల, ఆస్ప్రిన్ వాడటంవల్ల ఇలా జరిగిందని వెల్లడించాడు. అయితే.. ట్రంప్ పూర్తి ఆరోగ్యంగానే ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# రష్యాకు ఉక్రెయిన్ షాక్

### చౌకరకం డ్రోన్లతో వంతెనల కూల్చివేత

రష్యాకు ఉక్రెయిన్ షాక్ ఇచ్చింది. రష్యా గనులు, ఆయుధ నిల్వలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో సరిహద్దు ప్రాంతంలో రష్యావైపున్న రెండు వంతెనలను చౌకరకం డ్రోన్లతో ఉక్రెయిన్ ధ్వంసం చేయడం గమనార్హం. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న బ్రిడ్జిలను రష్యా తన బలగాలకు వస్తువులు సరఫరా చేసేందుకు వినియోగిస్తున్నట్టు ఉక్రెయిన్ సైన్యం వెల్లడించింది. రష్యా నిర్మించిన ఈ వంతెనలకు వ్యూహాత్మక ప్రాముఖ్యముంది. ఒకవేళ ఉక్రెయిన్ దళాలు ఆకస్మాత్తుగా ముందుకువస్తే.. వారిని నిరోధించడానికి వీటిని పేల్చివేయాలని ప్రణాళికలు కూడా రచించింది. యుద్ధం సమయంలో శత్రువులను నిరోధించడానికి ఇలా సొంత మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం ఓ వ్యూహం. యుద్ధం ఆరంభంలో కూడా ఉక్రెయిన్ ఇలాంటి వ్యూహాలనే అమలుచేసింది.

ఉక్రెయిన్‌లోని ప్రత్యేక మోటరైజ్డ్ ఇన్ఫాంట్రీ బ్రిగేడ్ ఈ వంతెనల కూల్చివేత ఆపరేషన్‌ను చేపట్టింది. వంతెనలో ఒకదాని చుట్టూ అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్టు గుర్తించామని అధికారులు వెల్లడించారు. అక్కడ ఏదో జరుగుతుందని తెలిసిన అనంతరం.. సిగ్నల్స్ కూడా అదృశ్యమవుతుండటంతో నిఘా డ్రోన్లు తాము అక్కడికి పంపించలేకపోయినట్టు తెలిపారు. దీంతో ఫైబర్ ఆప్టిక్స్‌తో కూడిన ఫస్ట్ పర్సన్ వ్యూ డ్రోన్‌ను ప్రయోగించినట్టు అధికారులు మీడియాకు వెల్లడించారు.

అక్కడ తాము పేలుడు పదార్థాలను చూశామని అధికారులు తెలిపారు. డ్రోన్ వాటిపైకి దూసుకెళ్లడంతో భారీ పేలుడు సంభవించినట్టు వెల్లడించారు. ఆ తర్వాత అక్కడ మరో బ్రిడ్జ్ కనిపించిందని.. దానిని కూడా పేల్చివేసినట్లు చెప్పారు. "మాకు ఇక్కడ ఒక అవకాశం లభించింది. దానిని సద్వినియోగం చేసుకున్నాం. అసాధారణ పద్ధతుల్లో రెండు వంతెనల కూల్చివేత కీవ్ అరుదైన విజయగాథను సూచిస్తుంది" అని ఆ బ్రిగేడ్ ప్రతినిధి వెల్లడించారు.





## ఈ రోడ్డెక్కాలంటే.. అంతే!

సాధారణంగా పర్వత ప్రాంతాల్లో ప్రమాదకరమైన ఘాటిలపై వెళ్లాలంటే ప్రయాణికుల గుండెలు లబ్‌డబ్ మంటాయి. అదే నిటారుగా ఉన్న పర్వతం అంచును రోడ్డుగా చెక్కితే..? ఊహకే వణుకొస్తోంది కదూ! దానిపై ప్రయాణించాలంటేపై ప్రాణాలు పైనే పోతాయి. చైనాలోని లింగ్ పైషీ పర్వత ప్రాంతాల్లో కొండల మధ్యలో నిర్మించిన 453 మీటర్ల పొడవైన రోడ్డు కూడా అటువంటి అత్యంత ప్రమాదకరమైన రహదారే. ఆ రోడ్డుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. దానిపై ప్రయాణించాలంటే అక్కడి డ్రైవర్లకు గుండెలదురుతాయట. ఎందుకంటే సాధారణంగా పొడవుగా కాకుండా ఈ రోడ్డు జిగ్ జాగ్‌గా, 18ప్రమాదకర మలుపులతోఉండడమే కారణం. ఈ రోడ్డు తమకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుందని అక్కడి గిరిజన ప్రజలు పేర్కొంటున్నారు. కొండ ప్రాంతంలో 453మీటర్ల ఎత్తులో ఉన్న తమ గ్రామానికి (మింజు)చేరుకోవడానికి గతంలో ప్రమాదకరమైనరాళ్లు, చెట్లతో ఉన్న కొండపైకి ఎక్కాల్సి వచ్చేదని తెలిపారు. ఈ రోడ్డును వేసినప్పటినుంచి తమ ప్రయాణం సులభమయ్యిందన్నారు. దీని ద్వారానే తమ పిల్లలు పాఠశాలలకు వెళ్లగలుగుతున్నారని పేర్కొన్నారు. కొండపైన ఉన్న మింజు గ్రామంలో 137మంది ప్రజలు నివసిస్తున్నారని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈరోడ్డును చూడడానికి అనేకమంది పర్యాటకులు వస్తుంటారని తెలిపారు. ఈ ప్రమాదకరమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ?



మహేంద్ర సింగ్ ధోనీ. భారత క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్. భారత్‌కు రెండు ప్రపంచ కప్‌లు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అందించి చరిత్ర సృష్టించిన కెప్టెన్. ఐపీఎల్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పటికీ తన మాయాజాలంతో అభిమానులను ఆకటుకుంటున్నాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. వచ్చే ఐపీఎల్‌ల్లో ఆడతాడా.. లేదా అనేది ఇంకా తెలియరాలేదు. ఈ క్రమంలో ధోనికి భారత క్రికెట్ బోర్డు ఓ ప్రత్యేకఆఫర్ ఇచ్చినట్లు వార్తలువస్తున్నాయి. మరోసారి భారత జట్టుకు మెంటార్‌గా సేవలందించేందుకు ధోనీని బీసీసీఐ ఆహ్వానించినట్లు తెలిసింది.

2021 టీ20 ప్రపంచకప్ సమయంలో ధోనీని బీసీసీఐ మెంటార్‌గా నియమించుకుంది. కేవలం ఆటోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. ఈసారిమాత్రం స్వల్పకాలికంగా కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధోనీ తెలివైన వ్యూహాలను సుదీర్ఘ కాలం వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. అందుకే, మరోసారి మెంటార్‌గాధోనీని నియమించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మరి ధోనీ అందుకుఅంగీకరిస్తాడా..లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### గంభీర్ ఒప్పుకుంటాడా..

ప్రస్తుతం టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉన్నాడు. మెంటార్‌గా ధోనీ నియామకం విషయాన్ని అతడు అంగీకరించక పోవచ్చని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ధోనీ నాయకత్వంలో గెలిచిన వన్డే, టీ20 ప్రపంచకప్ జట్లలో గంభీర్ కూడా సభ్యుడే. అప్పుడు క్రెడిట్ అంతా కెప్టెన్‌గా ధోనీకి ఇవ్వడం సరికాదంటూ ఆ తర్వాత చాలా సందర్భాల్లో గంభీర్ వ్యాఖ్యానించాడు. జట్టు కలసికట్టుగా ఆడితేనే విజయాలు వరిస్తాయని చెప్పే గంభీర్..ధోనీ వంటి దిగ్గజ క్రికెటర్‌ను తనకంటే కాస్త పైపదవిలో ఉంచేందుకు ఇష్టపడతాడా అనేది తేలాలి.

# నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు

## - దులీప్ ట్రోఫీలో యువబౌలర్ నబీ సంచలనం



జమ్మూకశ్మీర్‌కు చెందిన ఓ యువ బౌలర్ చరిత్ర సృష్టించాడు. దులీప్ ట్రోఫీలో తొలిసారి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లుతీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇందులో హ్యాట్రిక్ కూడా ఉండటం విశేషం. ఇలా దులీప్ ట్రోఫీలో హ్యాట్రిక్ తీసిన మూడోబౌలర్ నబీ,అంతకు ముందు కపిల్ దేవ్(1978), సాయిరాజ్ బహుతులే (వెస్ట్ జోన్, 2001) ఈ ఘనత సాధించిన మూడో బౌలర్‌గా నిలిచాడు. నార్త్ జోన్ తరపున 47 ఏళ్ల కిందట కపిల్ రికార్డును ఇప్పుడు నబీ తుడిచిపెట్టాడు. ఈస్ట్ జోన్‌తో బెంగళూరులో జరుగుతున్న మ్యాచ్‌లో నబీ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. కేవలం 10.1 ఓవర్లలో 28 పరుగులు మాత్రమే ఇచ్చిన నబీ 5 వికెట్లు పడగొట్టాడు. 53వ ఓవర్‌లో చివరిమూడు బంతులకు హ్యాట్రిక్ పూర్తిచేసి 55వ ఓవర్ తొలి బంతికే నాలుగో వికెట్ తీశాడు. మొత్తంగా అతడి ధాటికి(3.1-0-5-5) 8పరుగుల తేడాతో చివరి 5వికెట్లు కోల్పోయిన ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 230రన్స్‌కు ఆలౌటైంది. అంతకుముందు నార్త్ జోన్ మొదటి ఇన్నింగ్స్ లో 405 పరుగులు చేసింది.

### నా లక్ష్యం అదే: నబీ

ఓవైపు అర్షదీప్, హర్షిత్ రాణా వంటి అంతర్జాతీయ బౌలర్లు నార్త్ జోన్ జట్టులో ఉన్నా సరే ప్రత్యర్థిపై నబీ ప్రభావం చూపించడం గమనార్హం. నబీపై అర్షదీప్ ప్రశంసల వర్షం కురిపించాడు. అయితే తన లక్ష్యం భారత జట్టు జెర్సీని ధరించడమేనని నబీ స్పష్టంచేశాడు.. మేం టీ బ్రేక్‌కు వెళ్లినప్పుడు మా కోచ్ ఒకటే చెప్పాడు. పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉంది. ఇంకాస్త దూకుడుగా బౌలింగ్ చేయమన్నాడు. మేం అదే చేశాం. ఇలాంటి ఘనత సాధించడం ఆనందంగా ఉంది. చాలా అరుదుగా మాత్రమే జరుగుతుంటుంది. నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీయడం బాగుంది. అంతకంటే మాకు ఫస్ట్ ఇన్నింగ్స్ ఆధిక్యం రావడం మరింత సంతోషాన్నిస్తుంది. బౌలర్‌గా అదే మాకు ముఖ్యం. గత ఏడాది రంజీ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శివమ్ దూబె, శార్దూల్ ఠాకూర్, శ్రేయస్ అయ్యర్‌కు వ్యతిరేకంగా బౌలింగ్ చేశా. వారిలో రోహిత్ మినహా మిగతావారిని ఔట్ చేశా. ఎప్పటికైనా నేనూ భారత జెర్సీ ధరించాలనేదే నా కల. టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం కంటే మరేదీ ముఖ్యం కాదు" అని నబీ వెల్లడించాడు.

# రాజస్థాన్ హెడ్ కోచ్ పదవికి ద్రవిడ్ రాజీనామా



ఐసీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవి నుంచి భారత మాజీ క్రికెటర్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ వైదొలిగాడు. ఈమేరకు ఫ్రాంఛైజీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టుచేసింది. ఆర్‌ఆర్‌కు సేవలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పింది. గత ఐపీఎల్ సీజన్ ముందు వరకు భారత కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ద్రావిడ్.. తర్వాత ఆర్‌ఆర్‌కు వచ్చాడు. అయితే, కాలికి గాయంకావడంతో కట్టుతోనే జట్టు వెంట ద్రవిడ్ ప్రయాణించిన వీడియోలు అప్పుడు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. అయితే హటాత్తుగా ఎందుకు కోచ్ బాధ్యతలు వదిలేశాడనేది తెలియలేదు. దీనిపై సోషల్ మీడియాలో ఆర్‌ఆర్ ఒక పోస్ట్ చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే రాహుల్ ద్రావిడ్ తన పదవి నుంచి వైదొలిగారు. జట్టుతో చాలా కాలం పాటు ప్రయాణించారు. ఆటగాళ్లపై ఆయన ప్రభావం చాలా ఉంది. ఫ్రాంచైజీలో అద్భుతమైన సంప్రదాయం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. ఫ్రాంచైజీలో మరింత ఉన్నతమైన స్థానం ఇస్తామని ఆఫర్ చేసినా వద్దని తిరస్కరించారు. రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు, అభిమానుల నుంచి ద్రవిడ్‌కు ధన్యవాదాలు చెబుతున్నామని ఆర్‌ఆర్ పోస్టు చేసింది.

2024లో టీమ్ ఇండియా టీ20 ప్రపంచకప్ సాధించిన సమయంలోనే రాహుల్ ద్రావిడ్ భారత్ కోచ్‌గా తన పదవీకాలం పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత అదే ఏడాది రాజస్థాన్ రాయల్స్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈఫ్రాంఛైజీతో అతడికి మంచి అనుబంధం ఉంది. గతంలో ఆ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన తర్వాత కొంతకాలం ఆర్‌ఆర్‌కు మెంటార్‌గా పనిచేశాడు.

ఇలాఉంటే ఆర్‌ఆర్ కెప్టెన్ సంజు శాంసన్‌కూడా వైదొలగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఆర్సీబీ కేర్స్.. ప్రారంభం

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)సుదీర్ఘ నిరీక్షణ తరువాత తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్న అనం తరం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా నిర్వహించిన సంబరాలు విషాదంగా మారిన సంగతి తెలిసిందే. 18ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీని నెగ్గినరాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లను సత్కరించేందుకు పెద్ద కార్యక్రమం నిర్వహించారు. అయితే, అభిమానులు విపరీతంగారావడంతో తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో కర్ణాటక ప్రభుత్వం, ఆర్సీబీ మేనేజ్మెంట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అప్పుడే మృతుల కుటుంబాలకు ఆర్సీబీ రూ.10లక్షలు, ప్రభుత్వం తరపున రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. ఇటీవల అభిమానులకు మద్దతుగా ఉండేందుకు ఫ్రాంచైజీ 'ఆర్సీబీ కేర్స్' అంటూ తీసుకొచ్చింది. అందులో భాగంగా తాజాగా బాధిత కుటుంబాలకు ఆర్థికసాయాన్ని రూ.25 లక్షలకు పెంచుతూ ఓ ప్రకటన జారీ చేసింది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు చేసింది. జూన్4.. మా హృదయం ముక్కలైన రోజు. ఆర్సీబీ ఫ్యామిలీకి చెందిన 11 మందిని కోల్పోయాం. బెంగళూరు జట్టు గౌరవంలో వారంతా భాగం. ఇప్పుడు వారు లేకపోవడం ఎంతోబాధాకరం. కానీ, వారిజ్ఞాపకాలు గుర్తుండిపోతాయి. అయితే, ఎంత డబ్బు ఇచ్చినా వారు లేని లోటును తీర్చలేం. అయితే, ఆర్థికంగా ఆ కుటుంబాలకు కాస్త మద్దతుగాఉండాలని నిర్ణయించాం. అందులోభాగంగా బాధిత కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున అందజేస్తాం. కేవలం ఆర్థికంగానే కాకుండా.. వారి కుటుంబాలకు ఎలాంటి అవసరమైనా అండగా నిలుస్తాం. ఇది ఆర్సీబీ కేర్స్ ఆరంభం. భవిష్యత్తులోనూ అభిమానుల ఆకాంక్ష మేరకు ప్రతి అడుగు వేస్తాం" అని ఆర్సీబీ వెల్లడించింది.



# పొలార్డ్ సరికొత్త చరిత్ర

వెస్టిండీస్ సీనియర్ క్రికెటర్ కీరన్ పొలార్డ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టీ 20 ఫార్మాట్లో ఆల్‌టైమ్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. పొట్టి ఫార్మాట్లో పద్నాలుగు వేలకు పైగా పరుగులు చేయడంతో పాటు.. మూడు వందల వికెట్లు తీసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు.

కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)- 2025లో భాగంగా బార్బడోస్ రాయల్స్‌తో శనివారం ఉదయం జరిగిన మ్యాచ్ సందర్భంగా.. పొలార్డ్ ఈ ఘనత సాధించాడు. 2022లోనే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన పొలార్డ్ సీపీఎల్లో మాత్రం కొనసాగుతున్నాడు. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ సిస్టర్ ఫ్రాంఛైజీ ట్రిన్‌బాగో నైట్ రైడర్స్‌కు పొలార్డ్ ఆడుతున్నాడు. ఈ క్రమంలో ట్రినిడాడ్ వేదికగా.. బార్బడోస్ రాయల్స్‌తో శనివారం నైట్ రైడర్స్ తలపడింది. టాస్ గెలిచిన నైట్ రైడర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకోవటంతో బ్యాటింగ్ కు దిగిన బార్బడోస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 178 పరుగులు సాధించింది. షెర్ఫానే రూథర్ఫర్డ్ (22 బంతుల్లో 45), కదీమ్ అలినే (41), కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ (15 బంతుల్లో 31) రాణించడంతో ఈ మేర గౌరవప్రదమైన స్కోరు చేసింది. నైట్ రైడర్స్ బౌలర్లలో ఆండ్రీ రసెల్ మూడు వికెట్లు తీయగా.. ఆమిర్ రెండు, అలీఖాన్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన నైట్ రైడర్స్ 17.5 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి విజయం సాధించింది. ఓపెనర్ కొలిన్ మున్రో (44 బంతుల్లో 67) చితక్కొట్టగా.. మరో ఓపెనర్ అలెక్స్ హేల్స్ (19), వన్‌డౌన్ బ్యాటర్ కేసీ కార్టీ (1) మాత్రం విఫలమయ్యారు.

ఇక నికోలస్ పూరన్ (40 బంతుల్లో 65 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా.. పొలార్డ్ (9 బంతుల్లో 19 నాటౌట్) కూడా వేగంగా ఆడాడు. ఈ క్రమంలో 17.5 ఓవర్లలో 179 పరుగులు చేసిన ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

### చరిత్ర సృష్టించిన పొలార్డ్

ఇక ఈ మ్యాచ్ సందర్భంగా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ టీ20 ఫార్మాట్లో 14 వేల పరుగుల మైలురాయిని తాకాడు. అంతేకాదు.. అతడి ఖాతాలో 332 టీ20 వికెట్లు కూడా ఉన్నాయి. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన ఏకైక క్రికెటర్ పొలార్డ్ కావడం విశేషం.

### అత్యధిక పరుగుల వీరుడు గేల్

మొత్తంగా ఇప్పటి వరకు 712 టీ20 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ ఈ మేర పరుగులు, వికెట్లు రాబట్టాడు. ఇదిలా ఉంటే.. పొట్టి ఫార్మాట్లో 14 వేల మైలురాయిని చేరుకున్న తొలి బ్యాటర్‌గా యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ నిలిచాడు. మొత్తంగా 463 మ్యాచ్‌ల్లో 22 శతకాలు, 88 అర్ధశతకాల సాయంతో గేల్ 14562 పరుగులు సాధించి.. టీ20 క్రికెట్లో అత్యధిక రన్‌స్కోరర్‌గా నిలిచాడు. మరోవైపు.. ఈ ఫార్మాట్లో 488 మ్యాచ్‌ల్లో 661 వికెట్లు తీసిన అఫ్గనిస్థాన్ స్పిన్ దిగ్గజం రషీద్ ఖాన్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు.

## డ్రాగన్.. సెకెండాఫ్ స్పెషలట!

ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మరో క్రేజీ అప్‌డేట్ చక్కర్లు కొడుతోంది. సెకండ్ హాఫ్‌లో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు ఫుల్ ఎమోషనల్ సీక్వెన్స్ ఉన్నాయని.. అందుకు తగ్గట్టు సెకండ్ హాఫ్‌లో ఎన్టీఆర్ పాత్రపై ఓ ఫ్లాష్ బ్యాక్‌ను ప్లాన్ చేశారని వినిపిస్తోంది.. ఈ ఫ్లాష్‌బ్యాక్‌లో ఎన్టీఆర్ పాత్ర మాఫియా నేపథ్యంలో ఉంటుందట. అందుకే, సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడని టాక్. ఇక మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది. 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడంటూ చాలాకాలంగా వినిపిస్తున్నదే. ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే ఉంటుందని టాక్ మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.



## మిరాయ్.. సర్‌ప్రైజ్ బిజినెస్



యంగ్ హీరో తేజ సజ్జా నుంచి వస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. షూటింగ్ పూర్తి చేసుకుని.. రిలీజ్‌కు రెడీ అయింది. దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన యాక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమాలో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపిస్తాడు. ఇప్పటికే రిలీజైన చిత్ర ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేసింది. అయితే చిత్రానికి సంబంధించి వరల్డ్‌వైడ్ థియేట్రికల్ బిజినెస్ అందరినీ అవాక్కయ్యేలా చేస్తుంది. హనుమాన్ చిత్రంతో ఏకంగా వందకోట్ల క్లబ్ హీరోగా మారిన తేజ సజ్జా, ఇప్పుడు మిరాయ్ చిత్రానికి పెట్టుకున్న టార్గెట్ రూ.24.5 కోట్లు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ కలుపుకుని ఈ బిజినెస్ డీల్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ సినిమాపై నెలకొన్న బజ్ దృష్ట్యా ఇది చాలా ఈజీ టాస్క్ అని.. ఈ చిత్ర బయ్యర్లకు ఈ సినిమా భారీ లాభాలను తెచ్చిపెట్టడం ఖాయమని సినీ ఎక్స్‌పర్ట్స్ కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాకు యూఎస్‌లో రూ.4.5 కోట్లు, ఆంధ్ర రూ.8 కోట్లు, నైజాం రూ.7 కోట్లు, సీడెడ్ రూ.3 కోట్లు, కర్ణాటక రూ.2 కోట్లమేర థియేట్రికల్ బిజినెస్ జరిగినట్టు తెలుస్తోంది. సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వప్రసాద్, కృతిప్రసాద్ ప్రొడ్యూస్ చేశారు. సెప్టెంబర్ 12న రిలీజ్ కానున్న సినిమా ఎలాంటి వసూళ్లు రాబడుతుందో చూడాలి.

## నిఖిల్ 'స్వయంభు' ఎప్పుడు?



'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న హీరో నిఖిల్. ఆ సినిమా సక్సెస్‌తో టాలీవుడ్ నుంచి బయటకూ తన మార్కెట్ విస్తరించుకున్నాడు. తర్వాత వరుసగా వచ్చిన 'స్పై', 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలు మాత్రం అతనికి తీవ్ర నిరాశే మిగిల్చాయి. ఈ పరాజయాల తర్వాత నిఖిల్ పాన్–ఇండియా స్థాయిలో స్ట్రాంగ్‌గా నిలబడే ప్రయత్నం చేస్తూ రెండు పెద్ద ప్రాజెక్ట్స్‌కి కమిట్ అయ్యాడు. అవే 'స్వయంభు' మరియు 'ది ఇండియన్ హౌస్'. 'స్వయంభు' షూటింగ్ చాలా రోజుల క్రితమే ముగిసినా.. ఇంకా రిలీజ్ డేట్ ప్రకటించలేదు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పోస్ట్ ప్రొడక్షన్‌లో ఊహించిన దానికంటే ఎక్కువ టైమ్ వెచ్చిస్తున్నారు. మరోవైపు నాన్–థియేట్రికల్ డీల్స్ కూడా క్లోజ్ కాలేదు. అందుకే రిలీజ్ అనౌన్స్‌మెంట్ వాయిదా పడుతోంది. అదే సమయంలో రామ్‌చరణ్ ప్రొడక్షన్ హౌస్ భాగస్వామ్యంతో తెరకెక్కుతున్న 'ది ఇండియన్ హౌస్' గతేడాది ప్రారంభమైంది. షూటింగ్ పూర్తి కాలేదు. ప్రస్తుతం ఈ రెండు సినిమాల విడుదలపై స్పష్టత లేకపోయినా, నిఖిల్ త్వరలో ఆసియన్ సునీల్ ప్రొడక్షన్‌తో మరో ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈలోగా తన నెక్స్ట్ రెండు చిత్రాలకు సంబంధించిన అప్డేట్స్ ఇస్తే బాగుంటుందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

## లేట్‌గా.. లేటెస్ట్‌గా.. ఘాటి

అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఘాటి'. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేస్తుండటంతో చిత్రంపై ఆసక్తి రేకెత్తింది. గతంలోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ శరవేగంగాజరుపుతున్నారు. ఈక్రమంలో ఈచిత్రం తాజాగా సెన్సార్ పనులు ముగించుకుంది. సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈసినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ చిత్ర రన్‌టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. ఈసినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. విక్రమ్ ప్రభు కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు సాగర్ నాగవెల్లి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ ప్రొడ్యూస్ చేస్తున్న సినిమా పాన్‌ఇండియా భాషల్లో రిలీజ్‌కు రెడీ అయింది.





## చరణ్ కెరీర్‌కే 'పెద్ది' ఊపు!

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఇప్పటివరకూ చరణ్‌నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందని, చరణ్ కెరీర్‌కు గర్వకారణం కాబోతోందని చిత్రయూనిట్ చెబుతుంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో వచ్చే ఫ్లాష్‌బ్యాక్‌లో చరణ్ లుక్ అండ్ యాక్షన్ ది బెస్ట్ అంటూ చెబుతున్నారు. మొత్తానికి బుచ్చిబాబు రాసిన ఈ సినిమా స్క్రిప్ట్ చాలా భిన్నమైందట. చరణ్ పాత్రలో మూడు వేరియేషన్స్ ఉంటాయని ఇప్పటికే వినిపిస్తోంది. 'పెద్ది' వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానుంది. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాలో శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది సినిమా భారతీయ సినిమాకు ఎలాంటి నిర్వచనం ఇవ్వనుందో చూద్దాం. గ్రామీణ నేపథ్యంలో క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. రెహమాన్ స్వరాలిస్తున్న చిత్రంపై మెగా ఫ్యాన్స్ గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

## అల్లు.. అట్లీ.. యోగిబాబు!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. సినిమాని పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించి వినిపిస్తున్న క్రేజీ న్యూస్ ఏంటంటే.. తమిళ స్టార్ కమెడియన్ యోగిబాబు నటిస్తున్నాడని. ఆయన ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్‌లో జాయిన్ అయ్యారని తెలుస్తోంది. మరి ఈ సినిమాలో యోగిబాబు పాత్రను అట్లీ ఎలా డిజైన్ చేశాడనేది చూడాలి. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తోంది.

## ఎస్ఎస్ఎంబి 29 @ జేమ్స్ కామెరూన్?





సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఎస్ఎస్ఎంబి 29' ఒకటి. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న భారీ ప్రాజెక్టకు సంబంధించిన అప్డేట్స్ ఏవైనా క్షణాల్లో వైరల్‌గా మారుతున్నాయి. చిత్రబృందం దీని షూటింగ్ గురించి అధికారికంగా అప్డేట్ ఇవ్వనప్పటికీ.. ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ సినిమాలో నటి ప్రియాంక చోప్రా కీలక పాత్రలో కనిపించనుండడంతో ఆమె అకౌంట్‌ను ఫాలో అవుతూ అప్డేట్ కోసం ఆసక్తి చూపుతున్నారు. తాజాగా ప్రియాంక కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో మరోసారి 'ఎస్ఎస్ఎంబి 29' ట్రెండింగ్‌లోకి వచ్చింది. గత కొన్ని రోజులుగా సినిమా షూటింగ్ ఆఫ్రికాలో జరుగుతున్నట్టు వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ప్రియాంక తాను తీసిన కొన్ని నేచర్ ఫొటోలను పంచుకున్నారు. ఇవి చూసినవారంతా ఆ ప్రాంతాన్ని గుర్తుపడుతూ 'మీరు కెన్యాలో ఉన్నారా?', 'ఇది ఉత్తర ఆఫ్రికాలో తీసిన ఫొటోస్" అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ ఫొటోలకు మహేశ్ భార్య నమ్రత శిరోద్కర్ రియాక్ట్ అయ్యారు. లవ్ సింబల్ ఎమోజీలను కామెంట్ చేశారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నవంబర్‌లో దీని అప్డేట్ ఇస్తామని రాజమౌళి అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో నవంబర్‌లో ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ ఈ సినిమా టైటిల్ టీజర్ను రిలీజ్ చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న ఆయన దర్శకత్వం వహించిన 'అవతార్: ఫైర్ అండ్ యాష్' ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రమోషన్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్‌లో ఇండియాకు వస్తారని అప్పుడే 'ఎస్ఎస్ఎంబి 29' టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేస్తారని టాక్ వినిపిస్తుంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

## ఓజీతో సర్‌ప్రైజ్ ఇస్తుందట

పవన్ కళ్యాణ్ ఓజి కోసం ఫ్యాన్స్ చకోరపక్షుల్లా ఎదురుచూస్తోన్న విషయం తెలిసిందే. దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న సినిమాపై ప్రేక్షకుల్లోనూ సాలిడ్ ఎక్స్‌పెక్టేషన్స్ లేకపోలేదు. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయమని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాలో అందాల భామ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, మరో యంగ్ బ్యూటీ నేహా శెట్టి కూడా కనిపించనున్నట్టు తాజా టాక్. డీజే టిల్లు చిత్రంలో రాధిక పాత్రతో యూత్‌లో సాలిడ్ క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ. తాజాగా ఆమె స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించింది. ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌లో నేహా శెట్టి ఈమేరకు కామెంట్స్ చేసింది. త్వరలోనే ఓజిలో ఓ సర్‌ప్రైజ్ ఉంటుందని ఆమె చెప్పడంతో ఆమె కూడా ఈ సినిమాలో కనిపించనుందని కన్ఫర్మ్ అయింది. అయితే, ఈ సినిమాలో ఆమె నటిస్తుందా? లేక స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. సినిమాలో ఇమ్రాన్ హష్మి విలన్ పాత్రలో నటిస్తున్నాడు. సెప్టెంబర్ 25న ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

